వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 30, ఆగస్టు 2022 | 16 పేజీలు

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



2లో...



2 లో..

# మిర్చి @65 వేలు

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:** వరంగల్ జిల్లాలో మిర్చి ధర అంచనాలను మించిపోతుంది. సోమవారం రోజున కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టిన రైతు పండించిన పంటకు ఏకంగా 65వేల ధర పలకడంతో రైతు యార రవి, దుగ్గొండి మండలం మల్లిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఆనందం వ్యక్తం చేశాడు. గత ఏడాది వైరస్ సోకడంతో మిర్చి సాగు గణనీయంగా తగ్గింది. గతంలో 50వేల వరకు చేరింది. కొంత మంది రైతులు తాము పండించిన పంటను కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టుకున్నారు. ఈ రోజు తాను పండించిన మార్కెట్‌లో తీసుకురాగా రికార్డు స్థాయిలో ధర పలికింది. ఈ ఏడాది కూడా చాలా మంది రైతులు మిర్చి సాగు చేస్తున్నారు. పంట దిగుబడి ఎలా ఉంది. ధర ఏవిధంగా ఉంటుందో వేచి చూడాలి. చాలా మంది రైతులు గత ఏడాది పెట్టుబడికి భయపడకుండా అప్పు చేసి పంటలను సాగు చేశారు.



రికార్డు స్థాయిలో మిర్చి ధర

ఎనుమాముల మార్కెట్‌లో 65వేలు పలికిన ఎర్రబంగారం

విదేశాలకు ఎగుమతి

# మల్లంపల్లిలో హై టెన్షన్

- దీక్షా శిబిరం వద్ద ఉద్రిక్తత
- పోలీస్ పహార మధ్య మంత్రి కాన్వాయ్
- మండలం తేకపోతే పదవికి రాజీనామా చేస్తా
- ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్
- ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళతా
- స్త్రీ శిశు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్

2లో...



**ములుగు, ఆగస్టు 29, ప్రభాతవార్త :** స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు సత్యవతి రాథోడ్ ములుగు జిల్లా పర్యటన సందర్భంగా మల్లంపల్లి లోని మండల సాధన సమితి దీక్షా శిభిరం వద్ద సోమవారం ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. మల్లంపల్లిని మండలంగా ప్రకటించాలని మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష 34వ రోజుకు చేరింది. ఈ క్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్ ములుగు పర్యటనకు వస్తున్న నేపథ్యంలో మండల సాధన కోసం ఉద్యమకారులు అధిక సంఖ్యలో దీక్షా శిబిరం వద్దకు చేరుకున్నారు.

## దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు

2 లో..

- కొండూరు గ్రామంలో రూ. 14 కోట్ల 50 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం
- మంత్రి ఎరబ్రెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, ఆగస్టు 29, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ లో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎరబ్రెల్లి దయాకర్ రావు అన్నారు.

## ఏజెన్సీ ప్రగతికి పెద్దపీట..!



2 లో..

- అధికారుల బసకోసం తాడ్వాయిలో రెవెన్యూ గెస్ట్‌హౌస్
- పేద విద్యార్థుల నివాసానికి హాస్టల్ భవనం సౌకర్యం ఏర్పాటు
- భోజన శాల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన
- గిరిజన మంత్రికి ఘనస్వాగతం పలికిన సీతక్క, కలెక్టర్, ఆర్డీవో
- మరికొన్ని అభివృద్ధి పనులు తాడ్వాయి మండలంలో చేపట్టేది ఉంది
- కళాశాల సమస్యలపై ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల మొర
- గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

# మల్లంపల్లిలో హై టెన్షన్

మొదటి పేజీ తరువాయి

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు బలగాలు పెద్ద మొత్తంలో చేరుకొని పోలీస్ ఆంక్షలతో ఉద్యమకారులను నిర్బంధించారు. దీంతో ఉద్యమకారులు అర్ధనగ్న ప్రదర్శనతో తమ ఆకాంక్షను తెలియజేసే ప్రయత్నం చేయడంతో అక్కడికి చేరుకున్న ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ఉద్యమకారులతో మాట్లాడుతూ మల్లంపల్లి మండలాన్ని సాధించితీరుతానని, ఒకవేళ మండలం తీసుకురాలేని పక్షంలో జడ్పీ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తానని, మండలం తప్పకుండా వస్తుందని ఆయన హామీ ఇచ్చారు. 15 ఏళ్ల తరువాత అవసరమైతే మల్లంపల్లి మున్సిపాలిటిగా కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని జడ్పీ చైర్మన్ ఈ సందర్భంగా తెలిపారు. మండలం ఎలాగైన తీసుకురావాలని ఈ సందర్భంగా మండల సాధన సమితి నాయకులు జడ్పీ చైర్మన్‌గా కోరారు. ముంఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా కృషి చేయాలని, మల్లంపల్లి గ్రామవాసిగా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్‌ను పలువురు ఉద్యమకారులు ప్రాదేయపడ్డారు.

**మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసిన సాధన సమితి...:** మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు మంత్రి సత్యవతి రాథోడ్ కు ములుగు లో జరిగిన కార్యక్రమానికి హాజరై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ సిఎం కేసిఆర్ హామీ ఇచ్చి నాలుగేళ్లు దాటిన మల్లంపల్లిని మండలంగా ఎందుకు ప్రకటించలేదని ఆమె అడిగారు. కనీసం ఏడుగురు ఎంపీటీసీలు ఉంటేనే మండలం అవుతుందని ఆమె అన్నారు. మండల



సాధన సమితి నాయకులు మాటా ్లడుతూ ప్రస్తుతం 5 ఎంపీటీసీలు ఉన్నారని, ప్రభుత్వం చొరవ తీసుకొని మరో రెండు ఎంపీటీసీలు పరిసర గ్రామాల నుండి తీసుకొని మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి నాయకులు గోలొ ౨ండ రాజు, కానుగంటి సతీష్, అనిల్ రెడ్డి, సంపత్, చంద రాము, ఎండీ బాబు, కుడ్తల శ్రీకాంత్, గాజు అజయ్, బక్కి నాగరాజు, జింక వేణు, తోటకూరి శ్రీకాంత్, శేఖర్, గణేష్, వెంకటేష్, రాజేశ్, రాజు, నరేష్, రాకేష్, శర్మ తదితరులు పాల్గొన్నారు. కాగా అఖిలపక్ష నాయకులు చంద్రయ్య, రవి, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్వర్లు, హుస్సేన్, గోపి, కర్ణాకర్ రెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, బాబు, రాజు, మోసీన్, శ్రీను, సురేష్, నరేందర్, మహేందర్, రాజేశ్వర్‌రావు, ప్రతాప్‌రెడ్డి, పైడి, సాంబయ్య, రాము, సుధాకర్, ఐలయ్య, రాముడు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి@65వేలు

మొదటి పేజీ తరువాయి

పంట దిగుబడి ఎలా ఉంది. ధర ఏవిధంగా ఉంటుందో వేచి చూడాలి. చాలా మంది రైతులు గత ఏడాది పెట్టుబడికి భయపడకుండా అప్పు చేసి పంటలను సాగు చేశారు. కొన్ని ప్రాంతాల్లో పంట పూర్తిగా వైరస్ సోకి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పెట్టుబడి పెట్టిన ఫలితం లేకుండా పోయింది. దీంతో మిర్చి రైతులు అప్పుల ఊబిలో ఇరుక్కుపోయారు. కొంత మంది రైతులు తాము పండించిన పంటను కోల్డ్ స్టోరేజిలో దాచుకోగా అనూహ్యంగా రికార్డు స్థాయిలో ధరలు పెరుగుతున్నాయి.

**విదేశాలకు ఎర్రబంగారం జోరు...:** కోల్డ్ స్టోరేజిలో దాచుకున్న ఓ రైతు మిర్చి 65వేలు పలకగా సుమారు పది క్వింటాలు కొనుగోలు చేయగా అట్టి మిర్చిని ఇతర రాష్ట్రాలకు దేశాలకు ఎగుమతి చేయనున్నారు. ఇతర దేశాల్లో, రాష్ట్రాల్లో మిర్చిలకు ఎక్కువ ధర ఉండటం వల్ల ఎనుమాముల మార్కెట్‌లో సుమారు రోజున 65వేల రూపాయలు ఒక క్వింటాకు కొనుగోలు చేయనున్నారని రైతులు తెలిపారు. కాగా వ్యవసాయ అధికారులు, ఆసాములు మిర్చి సాగుపై రైతులు దృష్టి సారించి అధిక లాభాలను పొందేలా చొరవ తీసుకోవాలని



అభిప్రాయపడుతున్నారు.

**ఈ ఏడాది ఎలా ఉంటుందో....** గత ఏడాది అకాల వర్షాలు, రాళ్ల వర్షాలతో మర్చి రైతులకు పెనుముప్పు కలిగింది. దీంతో మిర్చి వేయాలంటేనే దడుసుకున్న రైతులకు ఈ ఏడాది పరిస్థితి బిక్కు బిక్కు మని సాగులో తలమునుకలయ్యారు. రికార్డు స్థాయిలో ధరలు పెరుగుతున్న నేపథ్యంలో చాలా మంది రైతులు మిర్చి సిగుకు మొగ్గు చూపుతున్నారు. అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టడం నిరంతరం పర్యవేక్షణ అధిక మోతాదులో క్రిమి సంహారక మందులు చల్లాల్సి రావడంతో రైతులు భయంగానే పంట సాగుకు సమయత్తం అవుతున్నారు. దేవుడు కరుణిస్తే వైరస్ భారిన పడకుండా మిర్చి సాగు అధిక దిగుబడులు రావాలని రైతులు కోరుకుంటున్నారు.

# ఏజెన్సీ ప్రగతికి పెద్దపీట ...!

మొదటి పేజీ తరువాయి

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామాల అభివృద్ధి పెద్ద పీట వేస్తామని, ఎవ్వరూ అధైర్య పడవద్దని, గిరిజన శాఖ, శిశు సంక్షేమ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలో రూ.18లక్షల సముదాయంతో ఐటిడిఏ ద్వారా నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. సర్పంచ్ ఇర్పా సునీల్‌దొర అధ్యక్షతన జరిగింది. అనంతరం కోటి రూపాయల సముదాయంతో మెట్రిక్ భోజనశాల భవనానికి శంకుస్థాపన చేశారు. ఆ తరువాత వ్యవసాయ శాఖ మార్కెట్ భవనం ఆవరణలో భోజనశాల భవనానికి రూ.1.50 కోట్ల సముదాయంతో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ .. అభివృద్ధిలో వెనుక బడిన తాడ్వాయి మండలానికి మరిన్ని అభివృద్ధి పనులు మంజూరు చేస్తున్నామని చెప్పారు. ములుగు జిల్లాలోనే తాడ్వాయిమండలాన్ని అభివృద్ధి పనులు చేపట్టి ముందుంజలో ఉంచడం మన బాధ్యత అని అన్నారు. అంతేకాకుండా తాడ్వాయి మండలంలో పేద విద్యార్థులకు బస చేసేందుకు బయోమెట్రిక్ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు మేడారం జాతరకు విధులు నిర్వహించేందుకు వచ్చే అధికారులకు, అంగన్‌వాడీ కేంద్రాలకు భోజనాలు సమకూర్చేందుకు ఈ భవనం దోహదపడుతుందని అన్నారు. అంతేకాకుండా ఇంకేమైనా సమస్యలు ఉంటే తెలపాలని కోరారు. కళాశాల సమస్యలపై ప్రిన్సిపాల్ ఆసనాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు కళాశాల సమస్యలపై మొర పెట్టుకున్నారు. కళాశాలలో సైన్స్ ల్యాబ్ లేదని, ఉపాధ్యాయులు సరిగ్గా లేకపోవడంతో విద్యాభోధన కుంటుపడిందని అన్నారు. త్రాగునీటి



సౌకర్యం, కళాశాల చుట్టూ ప్రహరీగోడ నిర్మాణం వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. తప్పకుండా సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా తాడ్వాయి ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య, ఐటిడిఏ పీవో అంకిత్, ములుగు ఏఎస్పీ శేఖర్, ఆర్డీవో రమాదేవి, జడ్పీచైర్మన్ కుసుమజగదీష్, వైస్ చైర్‌పర్సన్ బడేనాగజ్యోతి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యఆంజనేయప్రసాద్, ఆర్.ఐ సమ్మయ్య, ఏఆర్ఐ సునీల్, గొప్ప సమ్మయ్య, సీడీపీవో మల్లేశ్వరి, డిఆర్‌డిఏ డీడీ ప్రేమలత, ఐటిడిఏ ఈఈ హేమలత, డీఈ నవీన్‌కుమార్, ఏఈ అమిత్‌ఖాన్, రాము, ప్రజాప్రతినిధులు ములుగు ఇంచార్జ్ గోవింద్‌నాయక్, దిద్ది మోహన్‌రావు, నుశెట్టి రమేష్, ముంద్రాతి రాజేశ్వరి, దండుగల మల్లయ్య, ఆదిరెడ్డి, ఇంద్రారెడ్డి, అచ్చిగోపాల్‌రెడ్డి, ఎంపీపీ గొందె వాణిశ్రీ, సర్పంచ్‌లు గంగారం, మేడారం, దామెరవాయి, ఊరట్టం, నార్లాపురం, బందాల, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి

**జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**ప్రభాతవార్తప్రతినిధి, హన్మకొండ:** హన్మకొండ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుముంతు నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకొని ప్రజలకు వెంటనే సేవలను అందించాలన్నారు. ఈ సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో 102 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, రెవిన్యూ డివిజనల్ అధికారి వాసుచంద్ర, డీఆర్‌డీవో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్‌కుమార్, జిల్లా అధికారులు సంబందిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు

మొదటి పేజీ తరువాయి




సోమవారం మండంలంలోని కొండూరు గ్రామంలో 14 కోట్ల 50 లకలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ బి గోపితో కలిసి శంఖుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్‌లతో పాటు పల్లె పకృతి వనాన్ని ప్రారంభించారు. నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ల లబ్ధిదారులకు పెన్షన్ కార్డ్, మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ కర్ర సరితారవీందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి లో ముందుకు వెళ్తున్నదని అన్నారు. 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఆసరా పున్షన్ల ద్వారా కెలకు రెండు వేల రూపాయలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర ం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కె దక్కుతుందని అన్నారు. దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. ఆర్థిక ంగా ఇబ్బందులు ఎదరవుతున్న ఏ ఒక్క పథకాన్ని కూడా నేటి వరకు ఆపలేదని అన్నారు.

## హై స్కూల్లో ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేస్తే ఊరుకోం

**- గ్రామపంచాయతీ రెండు దఫాలుగా చర్చించి హై స్కూల్ వద్దన్నాం**

**- ఏకపక్ష నిర్ణయం తీసుకుంటే బాగుండదు**

**- ఇంకా ఎక్కడైనా ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేస్తే అందరం సహకరిస్తాం**

**- గ్రామయువజన సంఘం వెల్లడి**

**తాడ్వాయి, ప్రభాతవార్త :** తాడ్వాయి మండలంలోని కాటాపురం హై స్కూల్‌లో ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేస్తే ఊరుకోమని గ్రామంలోని యువకులు, యువజన సంఘం హెచ్చరించారు. క్రీడాకారుల కోసం ప్రభుత్వం క్రీడాప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ విషయం మూడు నెలల కాలంగా ప్లేగ్రౌండ్ ఏర్పాటు కోసం అక్కడ ఇక్కడ అంచు కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కాటాపురం యువజన సంఘం యువకులు అంతా హై స్కూల్ వద్దకు వెళ్ళారు. వినతిపత్రాన్ని హెడ్‌మాస్టర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గ్రామపంచాయతీలో రెండు దఫాలుగా గ్రామసభ సందర్భంగా చర్చించి హై స్కూల్‌ల వద్ద ఉందన్నారు. ప్లే గ్రౌండ్ పెద్దగా ఉంటుందని, అందరూ క్రీడాకారులు ఆడుకునేందుకు ఖోఖో, కబడ్డీ, ఇతర క్రీడలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించేటివి ఈ క్రీడామైదానంలో నిర్వహించబడతాయని అన్నారు. అందుచేత ప్లేగ్రౌండ్‌ను కాటాపురం హైస్కూల్‌లో ఏర్పాటు చేసినట్లు అయితే ఈ పాఠశాలలో చదువుకునే పాఠశాల విద్యార్థులకు ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. ప్రాథమిక స్థాయి నుండి హై స్కూల్ స్థాయి వరకు చిన్న చిన్న క్రీడలను హై స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నారని అన్నారు. కానీ క్రీడా మైదానాన్ని ఇక్కడ ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. హై స్కూల్‌లో కాకుండా మరెక్కడ క్రీడామైదానాన్ని ఎంపిక చేసినట్లు అయితే గ్రామంలోని యువకులు, యువజన సంఘం సహకరిస్తామని అన్నారు. లేనిపక్షంలో మా వినతికి దిక్కరించినట్లు అయితే తప్పకుండా అడ్డుకుంటామని అన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర ముఠా అరెస్టు

## వరంగల్ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి

**వరంగల్ క్రైమ్, ఆగష్టు 29, ప్రభాతవార్త**
మున్సిపల్ ఉద్యోగుల ముసుగులో ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన ముగ్గురు అంతరాష్ట్ర దొంగల ముఠాను సోమవారం కేయూసి పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుండి 320 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి కమీషనర్ వివరాలు వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన వారిలో రామచంద్ర మల్లేశప్ప ఆలియాస్ కుక్కుడి (37), యండి మురుగన్ బాలకృష్ణ అలియాస్ అజయ్ (29) డొడ్డరి వెంకటేష్ తెప్పెష్ (23) ఇతర రాష్ట్రానికి చెందినవారిగా గుర్తించడం జరిగింది . ఈ ముఠా ఒంటరిగా వుండే మహిళలను లక్ష్యంగా చేసుకొని మున్సిపల్ ఉద్యోగులమని ఇండ్లలోకి వెళ్లి వారి దృష్టి మరల్చి ఇంటిలోని బంగారం, డబ్బు దోచుకుంటున్నారు. గతంలో పలుచోరీలకు పాల్పడి కేసులు అనుభవించి కొద్ది రోజుల అనంతరం ఈ నెల 29న కేయూసి పోలీస్టేషన్ పరిధిలోని గోపాల్‌పూర్ సప్తగిరి కాలనీల్లో రెండు ఇండ్లల్లో మున్సిపల్ ఉద్యోగులమని తెలియజేసి సెప్టిక్ ట్యాంక్‌కు కొలతలు తీసుకోవాల్సి ఉంటుందని తెలియజేసి, మాటలతో దృష్టి మరల్చి మిగతా ఇద్దరు నిందితులు ఇంటిలోని బీరువాలో ఉన్న బంగారు, డబ్బును దోచుకున్నారు. ఈ చోరీలపై అప్రమత్తమైన కేయూసి పోలీసులు దర్యాప్తు చేపట్టి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలో ఇదేతరహాలో చోరీకి పాల్పడేందుకు ప్రయత్నించి తిరిగి హన్మకొండకు వస్తున్నట్లుగా సమాచారం రావడంతోసోమవారం ఉదయం సెంట్రల్ జోన్ డిసిపి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కిట్స్ క్రాస్ రోడ్ వద్ద తనికీలు నిర్వహించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను అంగీకరించారు. ఈ ముఠాను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబర్చిన సెంట్రల్ జోన్ డిసిపి అశోక్ కుమార్, హన్మకొండ ఏసీపీ కిరణ్ కుమార్, కేయూసి ఇన్స్పెక్టర్ దయాకర్, ఎస్సైలు పాషా, కానిస్టేబుల్ మధు, సంపత్, టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ ఆలీ, ఐటీ కోర్ కానిస్టేబుల్ నగేష్, నిజామాబాద్ కానిస్టేబుల్ రాజేశ్వర్లను పోలీస్ కమీషనర్ అభినందించి రివార్డులను అందజేశారు.






# పుల్లయ్యబోడులో పెన్షన్ పత్రాల పంపిణి

**చెన్నారావుపేట, ఆగష్టు 29, ప్రభాతవార్త**
మండలంలోని పుల్లయ్యబోడు తండా గ్రామంలో సోమవారం పెన్షన్ పత్రాలను పంపిణి చేశారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్‌లను మంజూరి చేసిన విషయం తెలిసిందే. అందుకు సంబందించిన మంజూరి అయిన పత్రాలను గ్రామసర్పంచ్ బోడ సమ్మునాయక్ లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో ప్రభుత్వం పెన్షన్ మంజూరి చేయడం ఎంతో సంతోషమన్నారు. రానున్న రోజుల్లో అర్హులైన వారందరికి పెన్షన్లు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోతు అస్లి, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్, వార్డు సభ్యులు, సిబ్బంది మోహన్, సార్య, ఈర్య, చాంకి పాల్గొన్నారు.



# ఇసుకడంప్‌లను సీజ్‌చేసిన మైనింగ్ అధికారులు



**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు29, ప్రభాతవార్త:**
స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండ గ్రామంలోని కొంతమంది ఇసుకను డంపులు చేస్తూ రాత్రిపూట అక్రమంగా రవాణా చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ చల్లా ఉమా సుధీర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చల్లాసుధీర్‌రెడ్డి మైనింగ్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదుచేయడం జరిగింది. ఈమైనింగ్ జనగామ ఆర్ఐ రామమూర్తి, స్టేషన్‌ఘన్‌పూర్‌రెవెన్యూ ఆర్ఐ రవీందర్‌లు సోమవారం గ్రామంలోని పండుగ రాజేశ్వరి ఇంటివద్ద ఐదు ట్రాక్టర్ల అక్రమ ఇసుక నిల్వలను, మారపాక ఆనందం ఇంటివద్ద మూడు ట్రాక్టర్ల ఇసుక, పోచమ్మ గుడి వద్ద ఒక ట్రాక్టర్, మారపాక ఆనందం, వ్యవసాయ క్షేత్రం వద్ద ఐదు ట్రాక్టర్ల ఇసుక నిలువలను గుర్తించారు. వాటిని పరిశీలించి పంచనామా జరిపి అక్రమ ఇసుక డంపులను సీజ్‌చేసి ఆర్డర్‌కాపీని పంచాయతీ కార్యదర్శి జిల్లెల శేఖర్‌కు ఇవ్వడం జరిగింది.

**వాగులో బతుకమ్మ ఆడే పరిస్థితి లేదు..:**
గ్రామంలోని వాగులోని ఇసుకను గ్రామ ప్రజల అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని పలు మార్లు చాటింపు చేయడం జరిగింది. అయినాకూడా గ్రామ పంచాయతీ నిబంధనలు పాటించకుండా కొంతమంది రాత్రిపూట వాగులోని ఇసుకను డంపులు చేస్తూ రఘునాథపల్లి, నర్మెట, మండలాలకు అక్రమ రవాణా చేస్తున్నారు. ప్రస్తుతం వాగులో రాళ్లు తేలిపోయి మహిళలు బతుకమ్మ ఆడే పరిస్థితి లేదు. గత పదిసంవత్సరాల క్రితం ఇదే ఇసుక రవాణా వల్ల గ్రామంలో గొడవలు జరిగి 68మందిపై రౌడీషీట్ నమోదు చేయడం జరిగింది. తాము సీపీతో మాట్లాడుతూ 63మందిపై రౌడీషీటర్ కేసులు కొట్టివేయించడం జరిగిందని సర్పంచ్ ఉమాసుధీర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ సుధీర్‌రెడ్డి తెలిపారు. తిరిగి అటువంటి పరిస్థితులు పునరావృతం అయ్యేప్రమాదం ఉందని, కావునమైనింగ్ అధికారులు, రెవెన్యూ, అధికారులు, వెంటనే స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలన్నారు.

# అధిక వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**దుగ్గొండి, ఆగస్టు 29, ప్రభాతవార్త**
అధిక వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఏఐకెఎఫ్ ఆధ్వర్యంలో దుగ్గొండి తహసీల్దార్ సంపత్‌కుమార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలుదారులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు.

అధిక వర్షాలకు పత్తి, మొక్కజొన్న, పచ్చిమిర్చి, ఇతర పంటలు జాలువారిపోయిన పంటల రైతులను ఆదుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం డిజిల్, పెట్రోల్ వంట గ్యాస్ ధరలు పెంచి సామాన్య మానవులపై పెనుభారం మోపుతున్నారన్నారు. నష్టపోయిన పంటలకు ఎకరాకు 20వేల చొప్పున నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. నకిలీ పురుగు మందులతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కుసుంబ బాబురావు, పేరబోయిన ఐలోని, బొమ్మగాని రవీందర్, పేరబోయిన చేరాలు, ఏఐకెఎఫ్ అఖిల భారత రైతు సమాఖ్య వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు నాగెల్లి కొమురయ్య తదితరులు ఉన్నారు.




## నేరాలు-దారుణాలు

# చెరువులో పడి మహిళ మృతి

**ఐనవోలు, ఆగస్టు 29, ప్రభాతవార్త**



చెరువులో పడి ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని ముల్కలగూడెం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై గుగులోతు వెంకన్న, స్దానికులు తెలిపిన కథనం ప్రకారం ముల్కలగూడెం గ్రామానికి చెందిన కుసుంబ పద్మ(27)ఆదివారం మధ్యాహ్నం నుండి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికిన ఆచూకీ లభించలేదు. కాగా గత నాలుగు రోజుల నుండి మృతురాలు జ్వరంతో బాధపడుతుండగా తన భర్త నర్సింగరావు తనకు బావి వద్ద పని ఉందని భార్యను ఆసుపత్రికి వెళ్లామని డబ్బులు ఇచ్చాడు. ఇదే క్రమంలో అదృశ్యమైన పద్మ గ్రామ సమీపంలో ఉన్న అక్కమ్మకుంట చెరువులో శవమై తేలింది. అటు వైపు వెళ్తున్న గ్రామస్తులు చూసికుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే సంఘటన స్దలానికి చేరుకొని శవపంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మృతురాలు అనారోగ్యంతో బాధపడుతూ మనస్దాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తన భర్త నర్సింగరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతురాలికి ఒక కూమార్తె అర్చన, ఒక కుమారుడు రాము ఉన్నారు.

# అక్రమ ఇసుక డంపులపై అధికారుల దాడులు

## 15 ఇసుక డంపులు సీజ్




**కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త**
మండలంలోని విలాసాగర్‌లో గల అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులపై సోమవారం కాటారం ఎస్ఐ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బానోత్ భాస్కర్ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా నిల్వ చేసిన 15 ఇసుక డంపులను సీజ్ చేసినట్లు తెలిపారు. కాగా ఇదే గ్రామంలో గత కొన్నాళ్ల నుండి అక్రమంగా పెద్ద ఎత్తున ఇసుక దందా నడువడం కొసమెరుపు. అధికారులు ఇసుక డంపులపై దాడులు నిర్వహించడంతో మండలంలో ప్రాధాన్యతను సంతచరించుకోవడం గమనార్హం.

# 36వ రోజుకు చేరిన వీఆఏల సమ్మె

**నెక్కొండ, ఆగస్టు 29, ప్రభాతవార్త**
నెకొ ్కండ తహసీల్దార్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏ జేఏసీ పిలుపు మేరకు నిరవదిక సమ్మె చేయుటకు నిర్ణయించి నెక్కొండ మండల వీఆర్ఏలు 36వ రోజు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు శాంతియుత నిరసన సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేయాలని, అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని, 55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని ఇట్టి డిమాండ్లను నెరవేర్చే వరకు ఇదే విధంగా సమ్మెను కొనసాగిస్తామని రాష్ట్ర వీఆర్ఏలు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కో కన్వీనర్ కర్ణకంటి రాజేష్, నెక్కొండ మండల జేఏసీ చైర్మన్ సింగారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ

పరకాల, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండలంలోని నాగారం గ్రామంలో మహిళా సమాఖ్య భవనానికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా మంజూరైన ధర్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద కొడుకులాగా ఉండి అందరిని ఆదుకుంటున్నారని అలాగే గ్రామంలో ఉన్న మహిళా సంఘాలకు భవనాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీలు అభివృద్ధిని అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని వాళ్ల మాటలు నమ్మి ప్రజలు ఎవరు మోసపోవద్దని నిరంతరం కరెంటు నీళ్లు సరఫరా చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని బిజెపి కాంగ్రెస్ పార్టీలు పాలించే రాష్ట్రాలలో ఎలాంటి పథకాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే పట్టించుకోకుండా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడం విడ్డూరమని తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కట్కూరి స్రవంతి, దేవేందర్‌రెడ్డి, ఎంపిపి తక్కళ్లపెల్లి స్వర్ణలత, వైస్‌ఎంపిపి చింతిరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, సాంబరెడ్డి, టిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత్రికేయుల నూతన కార్యవర్గం ఎన్నిక

పర్వతగిరి, అగస్టు 29, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో సోమవారం పత్రిక విలేకరుల సమావేశం జరిగింది. ముందుగా వివిధ అంశాలపైన అసోసియేషన్ సభ్యులు చర్చించారు. అనంతరం ఎన్నికలు నిర్వహించారు. గౌరవ అధ్యకుడు బోనాల సాంబయ్య, నవ తెలంగాణ అధ్యకులుగా కొల్లూరి నాగరాజు ఆదాబ్ హైదరాబాద్, ఉపాధ్యకుడు దబ్బెట యాలాద్రి జనం న్యూస్, ప్రధాన కార్యదర్శిగా శనిగరం ఆంధ్రప్రభ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గడ్డం కరుణాకర్ మనం దినపత్రిక, కోశాధికారిగా వల్లందాసు రంగయ్య నేటి ధాత్రి, న్యాయ సలహాదారుగా గొల్లపల్లి అశోక్ కుమార్ మన తెలంగాణ, ముఖ్య సలహాదారుగా దొడ్డ రమేష్ వార్త, ముదురుకొళ్ల నాగరాజు సామాజిక తెలంగాణ, చిదురాల వేణుగోపాల్ మా భూమిలు ఎన్నికయ్యారు. క్లబ్ ఇన్చార్జిలు నాగపురి రాజా గౌడ్, వివిధ పత్రిక రిపోర్టర్లు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యకులు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ప్రెస్ క్లబ్ అధ్యకునిగా ఎన్నుకున్న తోటి విలేకరులకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సంకేమానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మకమైన కార్యక్రమాలతో ముందుకు సాగనున్నట్టు చెప్పారు. జర్నలిస్టుల హక్కుల పరిరకణ, మనుగడ కోసం రాజీలేని పోరాటాలు, ఉద్యమాలు కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం నూతన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆల్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఎక్సిక్యూటివ్ మెంబర్‌గా కొల్లూరి నాగరాజు, జిల్లా ఉపాధ్యకుడు గా పొగుల విద్యాసాగర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బోనాల సాంబయ్య ఎన్నికైనా సందర్భంగా వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు.




# అర్హులందరికి ఆసరా పెన్షన్లు

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, ఆగస్టు 29, ప్రభాతవార్త

అర్హులందరికి ఆసరా పెన్షన్లు అందుతాయని, 70 సంవత్సరాలలో ఇవ్వని పెన్షన్లను తమ ప్రభుత్వం ఇప్పుడు ఇస్తుందని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో నూతన ఆసరా పెన్షన్లు కార్డులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అముదాలపల్లి మల్లేషం గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ గడిచిన 70 సంవత్సరాలుగా ప్రజలు త్రాగునీటికి, విద్యుత్‌కు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కేవలం 200 రూపాయల పెన్షన్‌తో నెట్టుకొచ్చారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2016 రూపాయలు పెన్షన్ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 36 లక్షల మందికి పెన్షన్లు అందుతున్నాయని దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన శుభ తరుణంలో ముఖ్యమంత్రి కేసిఆర్ 57 సంవత్సరాలు దాటిన మరో 10లక్షల మందికి ఆగస్టు 15 ఉండి




అందిస్తున్నట్లు చెప్పారు. గుజరాత్ రాష్ట్రంలో ఆసరా పింఛన్ రూ.750 ఇస్తున్నారని, బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కేవలం రూ.600 మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. ప్రజలు తిరబడుతుతారన్న భయం బీజెపినీ వెంటాడుతోందని, అందుకే కేంద్రం నుండి రావాల్సిన నిధులు, రుణాలు రాకుండా మోకాలడ్డుతున్నారని ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఏ ఒక్క సంక్షేమ పథకంలోనూ అవినీతి జరగకుండా నేరుగా లబ్ధిదారులకే అందిస్తున్నామని ధర్మారెడ్డి చెప్పారు. భారత దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతి ఏడాది ఎకరానికి పెట్టుబడి సాయంగా రైతులకు రూ.10వేలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్వర్ణలత, వైస్ ఎంపిపి మధుసూధన్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు మండల గ్రామ ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు, తెరాస నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఆర్థిక అభివృద్దే లక్ష్యం

## -ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, ఆగస్టు 29, ప్రభాతవార్త

దళితులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకాన్ని ప్రారంభించిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని హుజురాబాద్‌లో రోడ్డులో దళితబందు పథకంలో మంజూరైన పాలిక్లినిక్, ల్యాబ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ భారతర్నత డా.బీఆర్.అంబేద్కర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలకు అనుగుణంగా దళితుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషిచస్తుందని చెప్పారు. అభివృద్ధిలో ఎంతో వెనుకబడిన దళితులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలనేది ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు



ఆలోచన అన్నారు. అందులో భాగంగానే దేశంలో ఎక్కడా లేని విధంగా దళితబంధు పథకాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ పథకంలో ఒక్కొక్క లబ్ధిదారుడికి 10లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో మీకు అనుభవం ఉన్న రంగంలో పెట్టుబడులు పెట్టి లబ్ధిపొందాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న దళితులు అందరికి దశల వారిగా దళితబందు పథకం క్రింద ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. గతంలో ఎవరైనా దళితుల అభివృద్ధి గురించి అభినందించారా? అని ప్రశ్నించారు. సీఎం కేసిఆర్ అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

## -డిసిఇబి గారే కృష్ణమూర్తి

రాయపర్తి, ఆగస్టు 29, ప్రభాతవార్త

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని జిల్లా నోడల్ అధికారి, పాఠశాల ప్రధానోపాద్యాయుడు గారే కృష్ణమూర్తి అన్నారు. సోమవారం మండలంలోని పెరుకవేడు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పెరుకవేడు పాఠశాల యందు జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష మాతృ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యయులు, విద్యార్థులలో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ హాకీ మాంత్రికుడు ధ్యాన్




చంద్ జన్మదిన వారి క్రీడా ప్రతిభను కొనియాడారు. విద్యార్థులు ఆటలు ఆడండి ఆనందంగా జీవించండి అన్నారు. ఆటలు ఆరోగ్యానికి దోహదపడుతాయని, ఆటలు వలన శరీర దృడత్వం మానసిక ఉల్లాసము కలుగుతుందని ఉద్బోధించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు హాకీ జాతీయ ప్లేయర్ అయినా ఎండీ అన్వర్‌ను ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి అయనకు పూలమాల వేసి, శాలవాతో సత్కరించారు. ఆటలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్రీడా వ ఢ కాలను, బ వా ు మ తు లు బహుకరించారు. మాతృ భాషా దినోత్సవ ం సందర్భంగా ఇతర భాషలను నేర్చుకుంటునే మాతృభాషను అబివృద్ధి పరచాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎండీ అన్వర్, కుమారస్వామి, రమేష్, సమ్మయ్య, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన జంగా

రాయపర్తి, ఆగస్టు 29, ప్రభాతవార్త

మండంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఒరికంటి వెంకన్న సతీమణి ఒరిగంటి సువర్ణ సోమవారం అనారోగ్యంతో మరణించగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ఆమె భౌతికకాయనికి పూలమాల వేసి నివాళిలు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యానాయక్, మండట పార్టీ అద్యక్షులు మాచర్ల ప్రభాకర్, మహేందర్ రెడ్డి, శ్రీను, ఉలింగల యాదగిరి, కమల సింగ్ నాయక్, బూడిద రవి, వల్లపు కుమారస్వామి, ఇల్లందుల భగవాన్, మచ్చ నిలయ్య, వెంకటేశ్వర్లు, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి



ఏసీపీ శివరామయ్య

**శాయంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత సహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని పరకాల ఏసీపీ శివరామయ్య అన్నారు. సోమవారం శాయంపేట పరిధిలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, శాంతిభద్రతల అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా ఏసీపీ శివరామయ్య మాట్లాడుతూ ఈనెల 31నుంచి తొమ్మిది రోజులపాటు గణేష్ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోనున్న నేపథ్యంలో పోలీస్‌బందోబస్తు, ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. సుమారుగా 3వేల వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయనున్నారనే అంచనాతో ప్రతీ గణేష్ మండపం వద్దపోలీస్‌పాయింట్ బుక్ ఏర్పాటు చేసి పోలీస్‌సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆయా ప్రాంతాల ఎస్‌హెచ్‌వోలు మండపాలను విధిగా సందర్శించాలన్నారు. మండపాల వద్ద ప్రతీరోజు ఆర్గనైజింగ్ కమిటీ నుంచి ఒకరు బాధ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక నిమజ్జనం చివరి రోజు లైటింగ్, బారిగేట్స్, ఫస్ట్‌ఎయిడ్, పోలీస్‌హెల్ప్‌లైన్ వెంటనే వందకు డయల్ చేయాలని సూచించారు. గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ, శాంతిపరిరక్షణ కమిటీతోనిరంతరం సమన్వయం చేసుకుంటు సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకుని గణేష్‌నవరాత్రుల పండుగలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలన్నారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు, ఎంపీడీవో కృష్ణమూర్తి, ఎమ్మార్వో రాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## ఉచితంగా మట్టి గణపతుల పంపీణీ



**ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:** పర్యావరణ పరిరక్షణలో భాగ ంగా సోమవారం ఉదయం హన్మకొండ కలెక్టరేట్ వద్ద పొల్యూషన్ బోర్డు,బీసీ వెల్ఫేర్ వారి సౌజన్యంతో ఉచితంగా మట్టి విగ్రహాల పంపీణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ రాజీవ్ హన్మంత్ ప్రారంభించారు.ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాల వాడకం వల్ల జలాశయాలు కలుషితమవుతున్నాయి. జలాశయాల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వేయడం వల్ల జలచరాలు చనిపోతున్నాయి, పశువులు, పక్షులు అంతరి ంచి పోవడానికి అవకాశం ఉంది.ప్రజలకు జీర్ణ కోశ, శ్వాసకోశ, ఊపిరితిత్తుల వ్యాధులు రావడానికి అవకాశం ఉంది.కావున ప్రజలు తప్పకుండా మట్టి విగ్రహాలు వాడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శంకర్,శేషిధర్, మేదిని ఎన్‌జీవో ప్రకాష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల లక్ష్యం ఉన్నతంగా ఉండాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 29, ప్రభాతవార్త:** క్రీడాకారుల లక్ష్యం ఉన్నతంగా ఉండాలని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో క్రీడా కార్యదర్శిని డాక్టర్ టి.సవితా జ్యోత్స్న అధ్యక్షతన నిర్వహించిన మేజర్ ధ్యాన్‌చంద్‌సింగ్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడా విభాగ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. నేటి క్రీడా కారులు మేజర్ ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భాస్కర్, బోధన, బోధనేతర సిబ్బంది,విద్యార్థలు పాల్గొని మేజర్ ధ్యాన్‌చంద్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.



## ఉత్పత్తి కులాల గౌరవాన్ని పెంచాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:** మానవ పురోభివృద్ధికి ఎనలేని కృషి చేసిన ఉత్పత్తి కులాల చరిత్రకు సంబందించిన సాహిత్యాన్ని మరింత తీసుకురావాలని ప్రముఖ కవి రచయిత్రి దాసోజు లలిత, అరుణోదయ విమలక్కలు అన్నారు. సోమవారం యువ కవి చింతం ప్రవీణ్‌కుమార్ రచించిన బీసీ చౌక్ పుస్తకాన్ని వివిధ ప్రజా సంఘాల సమక్షంలో హన్మకొండ జిల్లా కేంద్రం హంటర్ రోడ్డులోని అభిరామ్‌గార్డెన్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. సర్వచాకిరి చేసే బీసీ కులాల త్యాగ చరిత్రను పుస్తక రూపంలో తెచ్చిన చింతం ప్రవీణ్‌కుమార్ మరిన్ని పుస్తకాలను తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కోల జనార్ధన్‌రావు మాట్లాడుతూ బీసీలకు జనాభ దామాషా ప్రకారం చట్ట సభల్లో విద్య, ఉద్యోగాల్లో దక్కాల్సిన వాటా కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్న నేటి రోజుల్లో బీసీల చరిత్ర చింత ప్రవీణ్ బీసీ చౌక్ పుస్తకాన్ని తీసుకురావడం వల్ల ఉద్యమానికి ఎంతో మేలు జరుగుతుందని బహుజనుల త్యాగలాతో సాధించుకున్న తెలంగాణలో బీసీల స్థితి దయనీయంగా మారిందని బీసీల సమస్యల సాధనకు, రాజ్యాధికార ఉద్యమానికి ఉపయోగపడే మరిన్ని రచనలను చింతం ప్రవీణ్‌కుమార్ తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీసీ స్టడీ ఫోరమ్ వ్యవస్థాపక చైర్మన్ మహాత్మజ్యోతిరావుపేల అవార్డు గ్రహితి సాయిని నరేందర్, పిపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, న్యాయవాది, తీగల జీవన్‌గౌడ్, రాజాబాబు, ప్రముఖ కవి అన్వర్, బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్‌కుమార్, నలిగింటి చంద్రమౌళి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో పోటితత్వం అలవడుతుంది



**ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:** క్రీడల్లో పాల్గొనడం వలన విద్యార్థుల్లో పోటీతత్వం అలవాడుతుందని గెలుపోటములను సమానంగా స్వీకరించే వ్యక్తితత్వం అలవడుతుందని కూడా చైర్మన్ సంగారెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. మాస్టర్జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను సోమవారం రోజున హంటర్ రోడ్డులోని మాస్టర్జీ కళాశాల ఆవరణంలో నిర్వహించారు. క్రీడలతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పొందుతాయని అన్నారు. కాని నేటితరం సెల్‌ఫోన్లలో నిమ్నగమైన పోతున్నారనే తప్ప మైదానాల్లో ఆటలు ఆడటం లేదని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం వలన శారీరక దృడత్వంతో పాటు మానసికంగా పరిణితి చెందుతారని స్పష్టం చేశారు. అంతర్జాతీయ వేదికలపై జాతీయ పథకాన్ని రెపరెపలాడించేందుకు క్రీడలు చక్కని అవకాశాన్ని అని అన్నారు. సచిన్ సిందు, ధ్యాన్‌చంద్‌లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని, స్పోర్ట్స్‌ను ఒక కెరీర్‌గా ఎంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబర్చిన ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఐదుగురు క్రీడాకారులకు సన్మానం చేశారు. కార్యక్రమం మాస్టర్జీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రోలరాం, అధ్యపకులు అనురాధ, సూర్యనారాయణ, లక్ష్మినర్సింహరావు, వ్యాయామ అధ్యాపకులు దేవేందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టిగణపతుల పంపిణి



**ప్రభాతవార్త ప్రతినిధి,హన్మకొండ:** కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఉచిత మట్టి వినాయక విగ్రహాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అందులో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రీజినల్ కార్యాలయ ఆధ్వర్యంలో నేటి నుండి మట్టి వినాయక విగ్రహాలు పంపిణి చేయడ ప్రారంభించమని చెప్పారు. అనంతరం మట్టి వినాయక విగ్రహాలపై అవగాహన ప్రచారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యరాణి, రెవిన్యూ డివిజన్ అధికారి వాసుచంద్ర, కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఆఫీసర్ సునీత, బిసివెల్ఫేర్, ఆఫీసర్ రాంరెడ్డి, ఏఈ సుభాష్, కొలిపాక ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ మైనార్టీసెల్ సంచాలకులుగా డాక్టర్ కనీజ్‌ఫాతిమా

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 29, ప్రభాతవార్త:** కాకతీయ విశ్వవిద్యాలయ మైనార్టీసెల్ సంచాలకులుగా సెరికల్చర్ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ కనీజ్ ఫాతిమాను నియమిస్తూ యూనివర్శిటి రిజిస్ట్రార్ ఆచార్య వెంకట్రామిరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. వీసీ ఆచార్య తాటికొండ రమేష్ సమక్షంలో ఈ ఉత్తర్వులు అందచేశారు. డాక్టర్ కనీజ్ పాతిమా ఈ పదవిలో ఒక సంవత్సరంపాటు ఉంటారు. పలువురు బోధనా, బోధనేతర, సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు అభినందనలు తెలియచేశారు.



## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌ను బహుజనులు ఆదర్శంగా తీసుకోవాలి

**నయీంనగర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఉమ్మడి వరంగల్‌జిల్లా దళితశక్తి ప్రోగ్రాం(డీస్పీ) ఆధ్వర ్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 372వ జయంతి కార్యక్రమం మడికొండలోని డీస్పీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు రాజేష్ మహారాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరి రవికృష్ణగౌడ్, వరంగల్‌ఉమ్మడి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ హాజరై పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరంవారు మాట్లాడుతూ సర్దార్‌సర్వాయి పాపన్న స్వరాజ్య కాంక్షతో బహుజనులకు రాజ్యం రావాలి పీడిత వర్గాలు రాజ్యాన్ని పరిపాలించారని ఆలోచనతోటి తెలంగాణ రాష్ట్రంలో పదివేల కీలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేస్తున్నటువంటి డాక్టర్ విశారదన్ మహారాజ్ పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్రకు పూర్తి మద్దతు తెలుపుతున్నామని ఆయన అన్నారు. కార్యక్రమం అనంతరం కేక్ కట్ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జైగౌడ విద్యార్థిసంఘం రాష్ట్ర అధ్యక్షులు చిర్ర సుమన్‌గౌడ్, డీఎస్పీ ఉమ్మడి వరంగల్‌జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యదర్శి పురేళ్ల రమేష్ మహారాజ్, రాష్ట్ర కార్యదర్శి జితేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు చిరంజీవి, సురేష్, రమేష్, డీఎస్పీ వివిధ జిల్లాల అధ్యక్షులు సుమన్, శేఖర్, రవీందర్, సాంబశివరావు, మండలాల అధ్యక్షులు, కార్యకర్తలుపాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

# అమీనాబాద్‌లో అధికారుల సర్వే



చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త
మండలంలోని అమీనాబాద్ గ్రామంలో సోమవారం మండల స్థాయి అధికారులు సర్వే చేపట్టారు. ఓడిఎఫ్ ప్లస్ మూడవ పార్టీ సర్వేలో భాగంగా మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ ఆధ్వర్యంలో బృందం సభ్యులు ఇల్లిల్లు తిరిగి వివరాలు సేకరించారు. ఓడిఎఫ్‌కు సంబందించిన కార్యక్రమాలు ప్రజలకు ఎలా ఉపయోగపడుతున్నాయి. ఇతర అభివృద్ధి కార్యక్రమాలపైన గ్రామస్తులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సిద్దెన రమేష్, పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలి

### నోడల్ అధికారి మాంగ్యా



ఖానాపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త
విద్యార్థుల సామార్థ్యాలను పెంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల నోడల్ అధికారి డి.మంగ్యా అన్నారు. సోమవారం జెడ్పీహెచ్‌ఎస్ బుధరావుపేట పాఠశాలలో ప్రాథమిక స్థాయి పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి మండల నోడల్ అధికారి ముఖ్య అతిథిగా హాజరై కాంప్లెక్స్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూప్రతి పాఠశాలలో అందరు విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలు వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు.మౌళిక భాషా గణిత సామర్థ్యాలు(ఎఫ్ఎల్ఎన్), మరియు తొలిమెట్టు కార్యక్రమాలు అమలుచేయాలన్నారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో కనీస అభ్యాసన సామర్థాలు వచ్చినప్పుడు ఉపాధ్యాయుడు తరగతి గదిలో విజయవంత మైనట్టు అని తెలియజేశారు. పాఠశాలలో ఎమ్‌డిఎమ్ నాణ్యవంతమైన వట చేసి పెట్టాలని,అన్ని రికార్డులు సరైన విధంగా నిర్వహించాలని తెలిపారు.పాఠశాల నాంప్లెక్స్ హెచ్‌ఎమ్ పి.శ్రీధర్ మాట్లాడుతూ ఆకాడమిక్ క్యాలెండర్ ప్రకారం మాడల్ లెస్సన్,వార్షిక ప్రణాళిక, తరగతి గది ప్రణాళికలు రాయాలని తదనానుగుణంగా పాఠ్యబోధన విద్య అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీ.మాంగ్య, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు, భాస్కర్, వీరస్వామిలు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుంది

దుగ్గొండి, ఆగస్టు 29, ప్రభాతవార్త
క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని ఎంపిడివో కృష్ణ ప్రసాద్ ఎంఆర్ సంపత్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం క్రీడల దినోత్సవం సందర్భంగా ఆదర్శ వాణి పాఠశాల విద్యార్థులు పిరమిడ్‌లు వేశారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందిస్తుందన్నారు. ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహించారు. కేక్‌ను కట్ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎన్.రవి, ప్రిన్సిపాల్ యుగేందర్, పిఇటిలు దేవేందర్, కార్తీక్, శ్రీకాంత్, భరత్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉత్తమ అవార్డు పొందిన ఎంపిడివోకు సన్మానం



దుగ్గొండి, ఆగస్టు 29, ప్రభాతవార్త
ఉత్తమ ఎంపిడివోగా అవార్డు పొందిన గోల్కొండ కృష్ణప్రసాద్‌ను శాలువాలతో సోమవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మైసంపల్లి ఉపసర్పంచ్ నగేష్ మాట్లాడుతూ దుగ్గొండి మండలంలోని వివిధ గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత, స్వచ్ఛభారత్ హరితహారం మొక్కల పెంపకం డంపింగ్ యార్డు నిర్మాణంలో జిల్లాలో దుగ్గొండి మండలం ప్రాముఖ్యత తీసుకొచ్చినందుకు ఎంపిడివోకు ఉత్తమ అవార్డు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, జెరిపోతుల శేఖర్, గంగారపు తిక్కన్న, కొనకటి అజిత్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వీఆర్‌ఏల సమ్మె



నల్లబెల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త
వీఆర్‌ఏల సమ్మె గత 36 రోజులుగా తన న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం కొనసాగుతూనే ఉంది. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన వీఆర్‌ఏల సమ్మె శిబిరానికి ఎఐఎఫ్‌డిఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్‌తో పాటు ఎంసిపిఐయు మండల కార్యదర్శి దామ సాంబయ్యలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్‌ఏల కనీస వేతనం పెంపుతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా మూడు దఫాలు వీఆర్‌ఏలకు హామి ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయకపోవడం బాదాకరమన్నారు. 55 సంవత్సరాల నిండిన ప్రతి వీఆర్‌ఏల పిల్లలకు వారసత్వ ఉద్యోగాలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని లేని పక్షంలో వీఆర్‌ఏలకు అండగా ఎంసిపిఐయు నిరంతరం ఉద్యమం చేస్తుందని వారు పేర్కొన్నారు. వీరి వెంట వీఆర్‌ఏలు ఎంసిపిఐయు మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నల్లబెల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త
అధిక వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా ఆదుకోవాలని వివిధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దూలం మంజులకు ఏఐకెఎఫ్, ఎంసిపిఐయు, విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు మండల కార్యదర్శి దామ సాంబయ్య మాట్లాడుతూ అందరికి అన్నం పెట్టే రైతులు అప్పులు చేసి ఆరుకాలం కష్టపడి పంటలకు పెట్టుబడి పెట్టడంతో ఆ పంట చేతికి రాక అధిక వర్షాలతో పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి, మొక్కజొన్న, మిర్చి ఇతర పంటలు జాలుపట్టి పంట మొక్కలు నాసనమయ్యాయని ఆయన పేర్కొన్నారు. దెబ్బతిన్న పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారం అందించి అన్నదాతలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఓ పక్క కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డిజిల్ గ్యాస్ తదితర నిత్యవసర వస్తువులకు ఆకాశాన్ని అంటేవిధంగా ధరలను పెంచి సామాన్య మానవుడి నడ్డి విరుస్తూ మరోపక్క నష్టపోయిన రైతులకు పరిహారం అందించకపోవడం శోచనీయ మన్నారు. వెంటనే పంట నష్టం క్రింద ప్తి ఎకరాకు 20వేలు మొక్కజొన్నకు 15వేలు, మిర్చికి 35వేల నష్టపరిహారాన్ని అందించాలని లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడుతానని ఆయన హెచ్చరించారు. వీరి వెంట ఎంసిపిఐయు జిల్లా కమిటీ సభ్యులు జన్ను రమేష్, మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, తెలగాణ దళిత విద్యావంతుల జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, తెలంగాణ విలకాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.



## నష్టపోయిన రైతులను, కౌలు రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త
అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను, కౌలు రైతులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఏఐకెఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నర్సంపేట తహసీల్దార్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం ఏఐకెఎఫ్ అఖిల భారత రైతు సమాఖ్య వరంగల్ జిల్లా కార్యదర్శి కుసుంభ బాబురావు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పంటలకు పెట్టుబడి పెట్టి పంటలు పండించడానికి ప్రయత్నిస్తుంటే ప్రకృతి సైతం కనికరించని అధిక వర్షాలు కురిసి రైతులు వేసిన పత్తి, మొక్కజొన్న, పచ్చిమిర్చి ఇతర పంటలు జాలు బట్టి,మొక్క ఎదగకుండా భూమి ఎర్రబడి ఎదుగుదల తగ్గిపోయింది అన్నారు.వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి అధిక వర్షాలతో నష్టపోయిన పంటలు దిగుబడి తగ్గుతుందని అన్నారు.ఒక పక్క కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డీజిల్ రేట్లు పెంచడం వలన రైతులకు కల్టివేషన్ ఛార్జీలు పెరగడం వలన రైతులకు విపరీతంగా భారం పడుతున్నదని అన్నారు.ఎరువులు,పురుగు మందుల ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు.రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మండిపడ్డారు.రైతులపై అనేక రకాల పన్నుల భారాలు మోపుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేయలేదు.కొత్త రణాలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.తీవ్రమైన కష్టాల్లో ఉన్న రైతాంగాన్ని మరియు కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.పత్తి వేసినా రైతులకు ఎకరానికి 20,000, మొక్కజొన్న రైతులకు ఎకరానికి 15,000 నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎఫ్ జిల్లా నాయకులు నాగెల్లి కొమురయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కేశెట్టి సదానందం, ఎంసిపిఐ జిల్లా కమిటీ సభ్యులు జన్ను రమేష్, కౌసల్య, నాగరాజ్, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

నర్సంపేట, ఆగస్టు 29,ప్రభాతవార్త
పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మోక్షారామం ఫౌండేషన్ చైర్మన్ రామ శ్రీనివాస్ అన్నారు.సోమవారం పట్టణ పద్మశాలి సంఘం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని అన్నారు.వాడి పడేసిన చెత్త వలన పర్యావరణానికి హాని కలుగుతుందని భావించిన శ్రీనివాస్ మూడు లక్షల విలువ చేసే టెంటు సామగ్రి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, బకెట్లు, పాత్రలు ఉచితంగా అందించారు.ప్రతి ఫంక్షనల్ నందు కూడా వాడిపడేసినవి కాకుండా శుభ్రం చేసుకొని వాడుకుని స్టీల్ పాత్రను ఉపయోగించాలని సూచించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు బానే సర్వేశం శ్రీనివాసును శాలువా బొకేటితో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కూచన శ్రీనివాస్ రావు, కోశాధికారి శ్రీరాములు శంకరయ్య భాషా అనే చంద్రప్రకాష్, బాలినే శరత్ బాబు, శ్రీరాముల కోటేశ్వర్, గడ్డం రాజేందర్, గాజుల రమేష్‌తో పాటు కుల బాంధవులు అధిక సంఖ్యలో కరచాల ధ్వనులతో అభినందనలు తెలుపుతూ సంతోషం వ్యక్తపరిచారు.



# లక్ష్మీదేవిపేట మండలం 36 ఏళ్ల ప్రజల కల

### 15 పంచాయతీలతో మండలం ఏర్పాటు
### అన్ని అర్హతలున్న గ్రామం, మండలం ఇవ్వండి
### మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసిన సాధన సమితి

*ములుగు, ఆగస్టు 29, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట మండలం ఏర్పాటు అనేది 36 ఏళ్ల ప్రజల ఆకాంక్షని మండల సాధన సమితి స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ములుగు జిల్లా కేంద్రానికి ప్రభుత్వ పరమైన కార్యక్రమాలకు విచ్చేసిన సందర్భంగా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్యల సమక్షంలో లక్ష్మీదేవిపేట గ్రామ సర్పంచ్ గట్టు కుమారస్వామి, నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ పోలం లక్ష్మయ్య, మండల సాధన సమితి నాయకులు తండ రమేష్, అంతటి రాము, గట్టు శ్రీనివాస్, జిముడ రాజులు మంత్రికి పలు విషయాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. 1984 వ సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో కొత్త మండలాలు ఏర్పాటు చేయగా అప్పట్లో లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించాలని ఈ ప్రాంత నాయకులు, ప్రజలు కోరారని, అప్పటి రాజకీయ పరిస్థితుల, నైసర్గిక పరిస్థితుల కారణంగా వెంకటాపూర్‌ను మండలంగా ఇచ్చి లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించలేదని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక పరిపాలన సౌలభ్యంపై దృష్టి పెట్టారని, అందులో భాగంగానే కొత్త జిల్లాలు, కొత్త మండలాలు ఏర్పాటు చేస్తున్నారని వారు తెలిపారు. ములుగు జిల్లాలో అతి తక్కువ మండలాలు ఉన్నాయని, ములుగు జిల్లాలో మండలాల సంఖ్య పెంచాలని వారు కోరారు. లక్ష్మీదేవి పేట గ్రామం చుట్టు ప్రక్కల లక్ష్మీదేవిపేట, నల్లగుంట, నర్సింగాపూర్, లక్ష్మీపురం, బూర్గుపేట, చక్రవర్తిపల్లి, అడవిరంగాపూర్, మల్లయ్యపల్లి, సుబ్బక్కపల్లి, గుర్రంపేట, రాంనాయక్ తండ, భౌసింగ్ పల్లి, పెద్దాపూర్, కొండాపూర్, సీతరాంపూర్ లతో పాటు 15 గ్రామపంచాయతీలు ఉనా ్నయని వారు పేర్కొన్నారు. అలాగే లక్ష్మీదేవిపేట, నల్లగుంట, బూర్గుపేట, కొండాపూర్, గుర్రంపేట, పెద్దాపూర్ లతో కలిపి 7 ఎంపీటీసీలు ఉన్నాయని, అన్ని గ్రామాలు కూడా లోతట్టు గ్రామాలని, నిరుపేద గిరిజనులు ఉన్నారని వారు తెలిపారు.



## సన్ రైజర్స్ హైస్కూలులో ఘనంగా క్రీడా దినోత్సవం

### మాతృభాషాను మరిచిపోరాదు
### ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలి
### సన్ రైజర్స్ కరస్పాండెంట్ పెట్టెం రాజు

*ములుగు, ఆగస్టు 29, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలోని సన్ రైజర్స్ హైస్కూల్‌లో జాతీయ క్రీడా దినోత్సవం, జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాయతీ స్థాయిలో బేస్ బాల్ పోటీలలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించిన జె. అజయ్, పీఈటి సురేష్‌ను కరస్పాండెంట్ రాజు పూలదండ, శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే తెలుగు మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులు గొట్టె రమేష్, మారెపల్లి వాత్సల్యలను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పెట్టెం రాజు మాట్లాడుతూ మాతృభాషను మరిపోరాదని, ఏ దేశమేగిన ప్రతి ఒక్కరు విధిగా తెలుగు మాట్లాడాలని ఆయన పేర్కొన్నారు. హాకి క్రీడకు ప్రాణం పోసిన ధ్యాన్‌చంద్ పుట్టిన రోజున ఆయన స్ఫూర్తితో విద్యార్థులు విద్యతో పాటు క్రీడలల్లో కూడా ప్రతిభ కనబరచాలని ఆయన తెలిపారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీర దారుఢ్యం పెంపొందుతుందని ఆయన సూచించారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె. భరత్, వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్ధన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 3న ఎస్టీయూ వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

*ములుగు టౌన్, ఆగష్టు 29, ప్రభాతవార్త*

మండలంలోని అబ్బాపూర్, మల్లంపల్లి, బండారుపల్లి, జాకారం, భూపాల్‌నగర్, కోయగూడెం పాఠశాలల్లో ఎస్టీయూ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు,ఎస్టీయూ వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.అనంతరం జగ్గన్నపేట్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో వజ్రోత్సవ వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏళ్ల మధుసూధన్, శిరుప సతీష్ కుమార్‌లు మాట్లాడుతూ సంఘం ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సెప్టెంబర్ 3న జిల్లా సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వజ్రోత్సవ వేడుకలకు జిల్లాలోని ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సోలం కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మూడ్ కసన్‌సింగ్, గోవిందరావుపేట మండల బాధ్యులు జన్ను శ్యామ్సన్, పాడియా రవి, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

### మాతృభాష తల్లి లాంటిది
### హెచ్.ఎం వీరెందర్

*ములుగు, ఆగస్టు 29, ప్రభాతవార్త :*

ములుగు మండలంలోని జంగాలపల్లి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో తెలుగు మాతృభాష దినోత ్సవం, జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి పంతులు, హాకి క్రీడాకారుడు ధా ్యన్‌చంద్‌ల జయంతి వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్. వీరెందర్ మాట్లాడుతూ మాతృభాష మన కన్నతల్లిలాంటిదని ఆయన తెలిపారు. మాతృభాషను ఎవరు కూడా మరిచిపోవద్దని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, ఎండీ. హమీద్, సుధాకర్, వీరభద్రయ్య, విజయ, అరుణ కుమారి, కృష్ణమూర్తి, మంజుల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.







## ములుగులో క్రీడా దినోత్సవం

*ములుగు టౌన్, ఆగష్టు 29, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్‌లో



మేజర్ ద్యాన్‌చంద్,హాకీ లెజెండ్ సంస్మరణ దీప ప్రజ్వలన,పూలహార సమర్పణ చేశారు.ఈ సందర్భంగా క్రీడాకారులకు కబడ్డీ,క్యారమ్స్,చెస్ అవార్డులు అందించామని జిల్లా యువజన క్రీడల అధికారి పి.వి.ఆర్ చారి ఒక ప్రకటనలో తెలిపారు. కోచ్, పిడి లకు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఈడి తుల రవి, భాగ్యలక్ష్మి,సంజీవయ్య, పిడి రాజ కుమార్, జనార్ధన్, కోచ్ కుమారస్వామి, రేణుక, లావణ్య లు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో బహిర్గతమైన బాలికల గొడవలు

### నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్

*గూడూరు, ఆగష్టు 29, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా గిరిజన బాలికల గురుకులంలో ఇటీవల ఆ గురుకులం బాలికల మధ్య చోటు చేసుకున్న ఘర్షణ సంఘటన బహిర్గతం కాగా ఈ వ ్యవహారం కాస్తా వివాదాస్పదమైంది. వారం రోజుల క్రితం ఈ గురుకులానికి చెందిన ముగ్గురు బాలికల మధ్య చోటు చేసుకున్న వ్యవహారం స్థానికుల ధృష్టికి రాగా సదరు బాలికల తల్లిదండ్రులను గురుకులానికి పిలిపించి మాట్లాడినట్లు తెలిసింది. ఈ క్రమంలో గురుకులం నిర్వాహకులు ఓ విద్యార్థినికి టిసి కూడా ఇచ్చి ఇంటికి పంపించినట్లు చెపుతుండగా ఈ వ్యవహారం కాస్తా సోమవారం సోషల్‌మీడియాలో చక్కర్లు కొట్టింది. దీంతో మండలంలో ఈ విశయం చర్చనియాంశంగా మారింది. గురుకులంలో చదువుతున్న మండలంలోని అప్పరాజుపల్లి, ఏపూరు గ్రామాలకు చెందిన ఇద్దరు బాలికలు వారం రోజుల క్రితం రాత్రి వేళ ఘర్షణ పడి కొట్టుకునేదాకా రావడంతో వారిని విడిపించే క్రమంలో మరో బాలికపై కూడా చేయి చేసుకున్నట్లు తెలిసింది. గురుకులంలో విధినిర్వహణలో ఉన్న సిబ్బంది విశయం తెలుసుకొని ఘర్షణ పడుతున్న బాలికలను విడిపించినట్లు సమాచారం. ఆ తర్వాత ఈ ఘర్షణకు కారణమైన విద్యార్థిని తల్లిదండ్రులను అదేరాత్రి గురుకులానికి పిలిపించి బాలికను ఇంటికి పంపించినట్లు తెలిసింది. ఆ మరుసటి రోజు ఇద్దరు బాలికల తల్లిదండ్రులు గురుకులానికి చేరుకొని పరస్పరం గొడవకు దిగిన క్రమంలో విశయం తెలుసుకున్న స్థానికులు కొంతమంది గురుకులానికి వెళ్లి బాలికల తల్లిదండ్రులతో మాట్లాడి సయోధ్య కుదిర్చి పంపించినట్లు తెలిసింది. ఈ సంఘటన జరిగిన వారం రోజుల తర్వాత సోషల్ మీడియాలో సోమవారం కథనాలు రావడంతో పలువురు గురుకుల నిర్వహణ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు.

**సంఘటనపై విచారణ జరపాలి: ఎంసిపిఐయు**

బ్రాహ్మణపల్లి కస్తూర్బా గురుకులంలో చోటు చేసుకున్న సంఘటనలపై అధికారులు విచారణ జరపాలని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటి సభ్యుడు పానుగంటి నర్సయ్యతో పాటు ఆ పార్టీ నాయకులు బి.లాలు, బి.చందులు డిమాండ్ చేసారు. గురుకులంలో నిర్వహణ లోపం కారణంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, ఉన్నతాధికారులు ధృష్టి సారించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

**టిసి ఇచ్చిన బాలికను తిరిగి చేర్చుకోవాలి: పిడిఎస్‌యు**

బ్రాహ్మణపల్లి కస్తూర్బా గురుకులంలో చదువుకుంటున్న ఇద్దరు బాలికల మధ్య ఇటీవల చోటు చేసుకున్న ఘర్షణ నేపథ్యంలో టిసి ఇచ్చి ఇంటికి పంపించిన పదవ తరగతి బాలికను తిరిగి గురుకులంలో చేర్చుకోవాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం డిమాండ్ చేసారు. గురుకులంలో బాలికల వ్యవహారశైలి పట్ల నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన నిర్వాహకులు పట్టింపులేని ధోరణిని ప్రదర్శిస్తున్నారని, అందువలనే గొడవలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న గురుకులం అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# ప్రభుత్వ వైఫల్యంతోనే పరిశ్రమల మూత

## ఏటూర్‌నాగారం-మహాదేవపూర్ ఏరియా కమిటీ కార్యదర్శి సబితక్క

## ఏజన్సీలో మావోయిస్టుల కరపత్రాల కలకలం

## సబితక్క పేరుతో ప్రకటన విడుదల

**మంగపేట ఆగస్టు29, ప్రభాతవార్త**

ప్రభుత్వ వైఫల్యంతో ఫ్యాక్టరీలు మూతపడటంతో కార్మికుల నుండి వస్తున్న వ్యతిరేకతను కప్పి పుచ్చు కోవడానికే మావోయిస్టులపై కమలాపురంలో వేసిన వాల్ పోస్టర్‌ను కండిస్తున్నాం అని సోమవారం ఏటూర్‌నాగారం-మహాదేవపూర్ ఏరియా కమిటీ కార్యదర్శి సబితక్క పేరుతో మావోస్టుల ప్రకటన ఏజన్సీలో కలకలం రేపుతుంది. 1990నుండి నూతన ఆర్థిక విధానాలు వచ్చిన నాటి నుండి ప్రభుత్వ కంపెనీలను ఉద్దేశ పూర్వకంగానే అన్ని ఉత్పత్తి రంగాలను నష్ట పరిచి వాటిని నడపలేక పోతున్నామనే సాకుతో దేశంలో, రాష్ట్రంలో అనేక కంపెనీలను మూసివేసి ప్రైవేట్ కార్పోరేట్ బడాబాబులకు కట్టబెడుతున్నారని, అన్ని ప్రభుత్వాలు కార్పోరేట్ సంస్థలకు అండగా ఉన్నాయని అదే క్రమంలోనే కంపెనీలను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టి అమ్మడంతో కార్మికులంతా వీధిన పడ్డారు. విఆర్ఎస్, సీఆర్ఎస్ పేరుతో మధ్యంతర బలవంతంగా ఉద్యోగ విరమణ చేయించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పేరుతో కంపెనీలు కార్మికులను తొలగిస్తూనే ఉన్నారని సింగరేణిలో మొదట్లో 1లక్ష 20వేలకు పైగా కార్మికులు ఉండాగా ఉద్యోగులను తగ్గించాలని ఓపెన్ కాస్టులతో 42వేలకు కార్మికులను తగ్గించారని. కార్మికుల కుటుంబాలకు వారసత్వ ఉద్యోగాలు లేకుండా చేశారు. అదే విధంగా వరంగల్ అజంజాహి మిల్లు, నిజాంషుగర్ మిల్లు అంతార్గం ఫ్యాక్టరీలతో సహా అన్ని ఫ్యాక్టరీలు నష్టాలు వస్తున్నాయనే పేరుతో మూసి వేస్తూనే ఉన్నారు ఆవిధంగా మూసి వేసిన ఫ్యాక్టలు, చిన్న, పెద్ద ఫ్యాక్టరీలు వందల సంఖ్యలో ఘనంకాలు చెప్తూనే ఉన్నాయి. టిఆర్ఎస్ ప్రభుత్వం రెండవ సారి అధికారంలోకి వచ్చే ముందు మరో సారి మూసి వేసిన ఫ్యాక్టరీలు, కమలాపురం బిల్ట్, అజాంజాహీ మిల్లు వరంగల్, కాగజ్‌నగర్, నిజాంషుగర్ ఫ్యాక్టరీలతో పాటు అనేక కంపెనీలు తెరుస్తామని ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టి ఎన్నికల్లో ప్రచారం చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మాట మార్చి ఒక్క ఫ్యాక్టరీని కూడా తెరవక పోగా పైగా ప్రభుత్వ వైఫల్యం వల్ల ఇచ్చిన మాట నిలబెట్టు కోక పోవడంతో గత 7సంవత్సరాలుగా కమలాపురంలోని బిల్ట్ ఫ్యాక్టరీలో పని చేసిన కార్మికులు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి బిల్ట్‌ను నడపాలని, కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అడిగినా స్పందించక పోవడంతో కార్మికులంతా నిరసనలు, రిలే నిరాహారదీక్షలు చేస్తూనే ఉన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకో లేక దానిని పరిష్కరించ లేక



మావోయిస్టు పార్టీ బిల్ట్ ఫ్యాక్టరీలో అప్పటి బిల్ట్ డీజీఎం రామక్రిష్ణను చంపడం వల్ల కంపెనీని మూసి వేశారని వారి కుటుంబాలను వీదిపాలు అయినాయని, వారి పిల్లల చదువులు ఆగిపోయాయని మావోయిస్టు పార్టీపై అనేక రకాల నిందలు వేస్తున్నారని అదే విధంగా అయితే అజాంజాహీ మిల్లు, నిజాంషుగర్ ఫ్యాక్టరీతో పాటు అనేక కంపెనీలు ఎందుకు మూత పడ్డాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని మేము డిమాండ్ చేస్తున్నాము. దానిని కార్మికులు, ప్రజలు, ప్రభుత్వం మొక్క అబద్దపు మాటలను ఎవరూ నమ్మవద్దని ఫ్యాక్టరీని తెరిసే వరకు, వారికి నష్ట పరిహారం చెల్లించే వరకు అలుపెరగని పోరాటం చేయాలని పిలుపు నిస్తున్నాం అని సుదీర్ఘంగా ఏటూర్‌నాగారం-మహాదేవపూర్ ఏరియా కమిటీ కార్యదర్శి సబితక్క సోమవారం ఒక ప్రకటనను విడుదల చేశారు.

# ప్రజాసమస్యలను పరిష్కరించాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి పలు విజ్ఞప్తులు స్వీకరించారు. యశ్వంతాపూర్‌కు చెందిన బొడ్డుసత్యనారాయణ తానురైతాంగంకు చెందిన వాడినని తనకు వృద్ధాప్య పెన్షన్‌కు అర్హత పొంది ఉన్నందున మంజూరు చేయాలని దరఖాస్తు అందించారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం పల్లగుట్టకు చెందిన లక్ష్మమ్మ తనకు ప్రమాదంలో కాళ్ల కోల్పోయినందున వికలాంగుల పింఛను మంజూరు చేయాలని కోరారు. రఘునాథపల్లిమండలం మేకలగడ్డకు చెందిన ఇల్లందుల మరియమ్మ భర్త చనిపోవడంతో వితంతువుగా పెన్షన్ మంజూరైందని, అనంతరం వికలాంగురాలుగా మారడంతో వికలాంగుల పింఛన్ మంజూరు చేశారని, రెండు సంవత్సరాలకు ఆరోగ్యం బాగుపడటంతో వికలాంగుల పింఛన్‌ర ద్దుచేశారని, కనీసం వితంతు పింఛన్ మంజూరు చేయాలని దరఖాస్తు అందించారు. పాలకుర్తి, కొడకండ్ల మండలాల నుంచి సుమారు 20మంది దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు రావుల సత్యనారాయణ, మంద ఎల్లయ్య, దిండిగాల వెంకన్న ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంకు వచ్చి తమకు రెండుపడక గదుల ఇల్లు, అంత్యోదయ కార్డు, ఏడుశాతం రుణ సౌకర్యాలతోపాటు వికలాంగులకు కూడా రెండు లక్షలను, కళ్యాణ లక్ష్మీకింద మంజూరు చేయాలని దరఖాస్తు అందించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్ మాట్లాడుతూ అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు తప్పక అందుతాయని, ప్రతీ దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆసరా పెన్షన్లలో తెలంగాణ అగ్రగామీ : రెడ్యానాయక్



**నర్సింహులపేట,ఆగష్టు 29,ప్రభాతవార్త**

ఆసరా పెన్షన్లలో తెలంగాణ రాష్ట్రం దేశానికే అగ్రగామీగా నిలిచిందని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర పంక్షన్‌హాల్‌లో నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు 57సంవత్సరాలు నిండిని ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇస్తామని ఇచ్చిన మేరకు రాష్ట్రంలో నూతనంగా 10లక్షల పెన్షన్లు అందచేసిన మహనీయుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో పాతవి,కొత్తవి కలిపి 41వేల పెన్షన్లను ఇక నుండి నెలనెల ప్రభుత్వం ఇవ్వనుందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్,పంట పెట్టుబడి ఎకరాకి రూ.10వేలు అందచేస్తూ రైతు బాందవ్యుడగా నిలిచిడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి, ఎంపిపి టేకుల సుశీల యాదగిరిరెడ్డి, వైస్ చైర్మెన్ దేవేందర్‌నాయక్, తెరాస మండల అధ్యక్షులు దేవేందర్,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు శంకర్‌గౌడ్,ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు రవినాయక్, సర్పంచ్‌లు రజిత, యాదలక్ష్మి, లక్ష్మి, కళమ్మ, మధుసూదన్ రెడ్డి, నర్సయ్య, ఎంపిటీసి మధు, నాయికి, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఒలంపిక్ అసోసియేషన్ ఈసి సభ్యుడిగా యాదగిరి సుధాకర్

**దుగ్గొండి, ఆగస్టు 29, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన యాదగిరి సుధాకర్ ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సభ్యుడిగా ఎంపికైనట్లు ఆయన తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ యాదగిరి సుధాకర్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నాడన్నారు. ఈ సందర్భంగా ఈసీ సభ్యుడిగా ఎంపిక చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహర్నిషలు కృషి చేస్తానన్నారు. ప్రతి క్రీడాకారుణికి నావంతు సహకారం అందేవిధంగా కృషి చేస్తానన్నారు.



## రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ

# పథకాలు దేశానికే ఆదర్శం

## ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య



**లింగాలఘణపురం, ఆగస్టు29, ప్రభాతవార్త:**

తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం అని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని దీప్తి ఫంక్షన్‌హాల్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి నూతనంగా మంజూరైన ఆసరాపెన్షన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎంపీపీ చిట్లజయశ్రీ ఉపేందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా, ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరై కొత్తగా మంజూరైన 1592మందికి నూతనపెన్షన్ కార్డులను అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేరాజయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వృద్ధాప్య పెన్షన్లు ఇచ్చే వయోపరిమితిని 57సంవత్సరాలకు తగ్గించి 57పైబడిన వారందరికి వృద్ధాప్య పెన్షన్లు ఇచ్చే గొప్ప కార్యక్రమం అని, మనసున్న మారాజు కేసీఆర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పదిలక్షల కొత్తపెన్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈరోజు పంపిణీ చేసిన కార్డుదారులకు వచ్చేనెల 8వ తేదీ లోపు వారి వారి ఖాతాలకు డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఎవరికైనా పెన్షన్‌కార్డురాకపోతే ఎవ్వరు బాధపడవద్దని, 8వ తేదీనుంచి దరఖాస్తు చసుకుంటే వారందరికి కూడా మళ్లీ పెన్షన్ మంజూరు చేయబుతాయని, ఆసరా పింఛన్ల మంజూరు ప్రక్రియ అనేది నిరంతరం ప్రక్రియ అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దూసరి గణపతి, దిశకమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మీ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఏకకాల రూపంలో నవరాత్రి ఉత్సవాల అభివృద్ధి కార్యక్రమాలు



**నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త**

స్థానిక నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘం ఆవరణలో సోమవారం యువజన సంఘం అధ్యక్షులు శ్రీరాములు కోటేశ్వర్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా యువజన సంఘ సభ్యులు ఏకకాల రూపంలో నవరాత్రి ఉత్సవాలు అభివృద్ధి కార్యక్రమాలు వినూత్న కార్యక్రమంలో తొమ్మిది రోజులుగా జరిగే కార్యక్రమాల విషయాలు చర్చి ంచగా సభ్యులందరూ కరచాల ధ్వనితో అభినందనలు తెలుపగా ప్రతి కుల బాంధవులు ప్రతి కార్యక్రమంలో పాల్గొన్నవారు పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు శ్రీరాములు కోటేశ్వర్, ధ్రాన కార్యదర్శి పర్ష శ్రీధర్, కోశాదికారి గాజుల రాము, ముఖ్య సలహాదారులు కోదాటి గోపికృష్ణ, ఉపాధ్యక్షులు అడ్డ గట్ల సురేందర్, అడ్డ గట్ల చంద్రమౌళి, గొట్టిముక్కల శ్రీనివాస్, పెండం శివానంద్, జంగం రవి, కందకట్ల కుమారస్వామి, మార్త అశోక్, వంగ రాజేందర్, బేతి కన్నయ్య, పర్ష శ్రీనివాస్, కటకం నాగరాజు, చిందం ప్రశాంత్, కమటం నాగరాజు, శ్రావణ్, పురుషోత్తం, నిషాంత్, చందన్ బాబు, రవి, ప్రవీణ్ మరియు సమన్వయ కమిటీ బాధ్యులు కూచన రవీందర్,కోడూరు రవి, వెంగల భిక్షపతి తదితరులు హాజరయ్యారు.

# చాగల్లు గ్రామ ఉపసర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు29, ప్రభాతవార్త:**

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లు గ్రామ ఉపసర్పంచ్ పొన్నబోయిన రవికుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు సోమవారం చాగల్లుగ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీవో సుధీర్‌కుమార్ సమక్షంలో ఉపసర్పంచ్ ఎన్నిక జరిగింది. ఇందులో భాగంగా పొన్నం రజిత రాజేష్‌ను ఉపసర్పంచ్‌గా వార్డుసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా రజిత మాట్లాడుతూ వార్డుసభ్యులు నమ్మకంతో తనను గ్రామ ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వారి నమ్మకాన్ని వమ్ముచేయనని అన్నారు. అదేవిధంగా గ్రామాభివృద్ధికి సహకరిస్తానని తన నియామకానికి సహకరించిన అధికారులకు, సర్పంచ్‌కు వార్డుసభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పోగుల సారంగపాణి, పంచాయతీ కార్యదర్శి అశ్విన్‌కుమార్, వార్డుసభ్యులు బూర్ల కుమార్, బూర్లయాకలక్ష్మీ, పోలు సంతోష్, ముప్పిడి అనిత, బాస్కుల విక్రమ్, సింగారపు చిరంజీవి పాల్గొన్నారు.

జనగామ వార్త

# సమస్యల నిలదీతలతో సాగిన మున్సిపల్ కౌన్సిల్‌సమావేశం



జనగామ, ఆగస్టు29, ప్రభాతవార్త: జనగామ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున ఆధ్వర్యంలో నిర్వహించగా, సమావేశంలో బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ గతంలో మూడున్నర సంవత్సరాల క్రితం హామీ ఇచ్చినా పెన్షన్లు ఇప్పటికి పూర్తిస్థాయిలో రాలేదని, సగం పెన్షన్లు మాత్రమే వచ్చాయని, ఎంతమందికి ఇచ్చారో ఎంతమందికి ఇవ్వలేదో సరైన జాబితా లేదని, రానివారికి ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. అలాగే పెన్షన్ డబ్బులు అకౌంట్‌లో ఎప్పుడు పడుతాయని డీఆర్‌డీవో అధికారిని అడగగా వాస్తవానికి చాలామందికి రాలేదని, త్వరలో పెన్షన్లు వచ్చే అవకాశం ఉంటుందని, 57సంవత్సరాలు పైబడిన వారు కాకుండా ఇతర పెన్షన్లు రానివారు ఉంటే మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకోవాలని 57సంవత్సరాలు పైబడిన వారు త్వరలో ఆన్‌లైన్ ఓపెన్ అవుతుందని ఆతరువాత దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా మిషన్‌భగీరథ పనులు కావడంలేదని, అయినా పనులు ఎక్కడివక్కడే వదిలేసి వెళ్లుతున్నారని, శానిటేషన్ సిబ్బందినికూడా పెంచాలని హరిశ్చంద్రగుప్త డిమాండ్‌చేశారు. అనంతరం కౌన్సిలర్ తాళ్లసురేష్‌రెడ్డి మాట్లాడుతూ ఆడిట్ అయిన తరువాతనే ఏ బిల్లు అయినా చెల్లించాలని అంతవరకు ఎటువంటి బిల్లులు చెల్లించకూడదన్నారు. ఈసందర్భంగా పాండు మాటా ్లడుతూ ఇదిఎలా సాధ్యమని బిల్లులు చెల్లించాల్సిందేనని అన్నారు. రామచంద్ర మాట్లాడుతూ మన ఊరు మనబడి నిధులు వచ్చి టెండర్ అయినా పనిచేయడం లేదని, సంబంధిత అధికారికి ఫోన్‌చేస్తేకూడా ఎత్తడం లేదని, వెంటనే పనులు ప్రారంభమయ్యేవిధంగా చూడాలన్నారు. వంగాల కళ్యాణి, అరుణ మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది రావడంలేదని, వచ్చిన వారికి ఇతర పనులకు పంపడం జరుగుతుందని, మా వార్డుల్లో చెత్తబండి రావడంలేదని, సిబ్బందికూడా సరైన పనిచేయడం లేదని పర్యవేక్షణ లోపం ఉందని వెంటనే శానిటేషన్ పూర్తిస్థాయిలో అయ్యేవిధంగా చూడాలన్నారు. బీజేపీ కౌన్సిలర్ ఉడుగుల శ్రీలత మాట్లాడుతూ తమ వార్డులో కుక్కలు బాగాఉన్నాయని, వీటితో ప్రజలు భయపడుతున్నారని, చిన్నపిల్లలకు మరి ఇబ్బంది అవుతుందని, వెంటనే పరిష్కరించాలని, వార్డులో బోరు మోటారు లేకపోవడం వలన ప్రజలకు నీళ్లకోసం ఇబ్బంది పడుతున్నారని, స్లమ్ ఏరియాలో వెంటనే బోర్‌ఫిట్‌చేయించాలన్నారు. అనిత మాట్లాడుతూ గతంలో తానుచెప్పినా ఇప్పటివరకు ప్యాచ్‌వర్కులు పూర్తికాలేదని, వెంటనే పూర్తిచేయాలన్నారు. బండపద్మ మాట్లాడుతూ పోచమ్మగుడివద్ద ఈనెలరోజులపాటు భక్తులు వస్తారు కావున అక్కడ అన్నివసతులు కల్పించాలని కోరారు. కౌన్సిల్ ఎజెండాలో 18 అంశాలకు గాను ఐదు ఎజెండాలు 3,5,6,7,8 వాయిదా వేయడం జరిగిందని, అదేవిధంగా రెండు ప్రత్యేక ఎజెండా అంశాలలో రెండింటిలోని ఒకటి వాయిదా వేయడం జరిగిందన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్,మున్సిపాలిటీ డీఈ, డిప్యూటీ తహసీల్దార్ శేఖర్, ఆర్ఐ రాజనర్సింహ, కరెంట్ ఏఈ శంకర్ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు పంపిణీ



బచ్చన్నపేట/దేవరుప్పుల, ఆగస్టు29, ప్రభాతవార్త: నిరుపేదలకు అండగా టీఆర్ఎస్ సర్కార్ కొడ్వటూరుకు చెందిన ఇమ్మడి నరేష్‌రెడ్డికి రూ.24వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బచ్చన్నపేట సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి చేతుల మీదుగా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మినలాపురం కనకయ్య, నాయకులు ఏళ్ల యాకంరెడ్డి, కరికెకరుణాకర్, కనకయ్య, నీల శ్రీనివాస్ కుందారం కనకచారి, మల్లం రాజమల్లయ్య, చెట్టెరాములు మల్ల అంజయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

– దేవరుప్పులలో..:

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ఎంపీపీ బస వ్వసావిత్రి మల్లేశం గౌడ్, గ్రామసర్పంచ్ రెడ్డిరాజుల రమేష్ సీఎం రిలీఫ్ ఫండ్‌చెక్కులు సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా లబ్ధిదారులు ఆవుల పెద్దాపురంకు లక్షరూపాయల చెక్కును, గుమ్మల లింగమ్మకు 55వేల విలువైన చెక్కులను అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ యాకూబ్‌పాషా, వార్డుసభ్యులు దూడల అనురాధ, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బస్వ వెంకన్న, ఆవుల వీరన్న, దూడల రాజు, బురాన్ పాల్గొన్నారు.

# సెయింట్ మేరీస్‌లో ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

జనగామ టౌన్, ఆగస్టు29, ప్రభాతవార్త: తెలుగు భాషపై పట్టు ఉంటేనే ఇతర భాషలు తేలికని సెయింట్‌మేరీస్ పాఠశాల ప్రిన్సిపాల్ జైమోన్ థామస్ గిడుగు రామమూర్తి అన్నారు. స్థానిక జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ రోడ్‌లోగల సెయింట్ మేరీస్ పాఠశాలలో సంఘసంస్కర్త, ఉపాధ్యాయుడు, వ్యవహార భాషాపిడుగు గిడుగు వెంకట రామమూర్తి పంతులు, మనదేశ హాకీ క్రీడాకారుడు మేజర్ ద్యాంచంద్‌ల పుట్టినరోజు సందర్భంగా తెలుగుభాషా ఉపాధ్యాయుల, వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా తెలుగుభాషా దినోత్సవాన్ని, జాతీయ క్రీడా దినోత్సవాన్ని సంయుక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జైమోన్ థామస్ గిడుగు రామమూర్తి ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తానుకేరళ ప్రాంతానికిచెందిన వాడిని అయినప్పటికీ ఇక్కడే స్థిరపడి తెలుగు నేర్చుకుని స్పష్టంగా మాట్లాడుతున్నానని, అంటే ఇది తెలుగు గొప్పతనం అని, చిన్నారులు అయిన మీరు తెలుగులోనే మాట్లాడాలని, వ్రాయాలని, తెలుగుభాషపై పట్టు ఉంటేనే ఇతర భాషలు నేర్చుకోవడం తేలికని మాది ఆంగ్ల మాధ్యమ పాఠశాల అయినప్పటికీ తెలుగుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం పాఠశాల ప్రత్యేకత అన్నారు. భాషా ఉపాధ్యాయులు రంగరాజు ప్రసాద్, శ్రీకాంత్ తెలుగుభాషా గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. వ్యాయామ ఉపాధ్యాయులుజాతీయ క్రీడా దినోత్సవాన్ని గురించి చిన్నారులకు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుణవర్ధన్, జైపాల్‌రెడ్డి, రమణారెడ్డి, వెంకటరమణ, రాజు, సరిత, లలిత, ప్రమీల, శ్రీవాణి, విన్యాకుమారి, విద్యావతి, హేమలత, షిబ్బు చక్రవర్తి, నరసింహ పాల్గొన్నారు.




# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పాలకుర్తి, ఆగస్టు29, ప్రభాతవార్త: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని దర్దెపల్లి, చెన్నూరు, ముత్తారం, తీగారం పెద్దతండా(కె) టీఎస్‌కె తండా గుడికుంట తండా విస్నూరు, మంచుప్పుల కొండాపురం, వల్మిడి, చీమలబాయితండా, మైలారం, సిరిసన్నగూడెం గ్రామాలలో నూతన ఆసరా పెన్షన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మదార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కురాంబాబు, ఎంపీడీవో అశోక్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఇమ్మడి ప్రకాష్, పుస్కురి పార్వతి, రాజేశ్వరరావు, కల్వల భాస్కర్‌రెడ్డి, పోగు రాజేశ్వరి, శ్రీనివాస్, లావుడ్య శాంతి,ధరావత్ బాలునాయక్, బానోతు క్రాంతి, నకీర్త యాకయ్య, కొంరయ్య, చిన్న భాగ్యమ్మ, రాములమ్మ, సైదులు, తిరుపతి, ఎంపీటీసీలు మంద వీరలక్ష్మీ, సోమయ్య, మాటూరి యాకయ్య కళింగరావు, సోమనారాయణ తదితరులు పాల్గొన్నారు.

– కొడకండ్లలో..:

మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ ధరావత్ జ్యోతి రవీంధ్రగాంధీ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని 1292మంది పెన్షన్‌దారులకు ఆసరాకార్డులు, 21గ్రామాల ప్రజాప్రతినిదులు, ప్రభుత్వ అధికారులు అందచేశారు. అదేవిధంగా మండలకేంద్రంలోని తెరాస పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ ఆధ్వర్యంలో ఏడుగురు లబ్ధిదారులకు రూ.2.82లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందచేశారు. ఈసందర్భంగా డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్‌చైర్మన్ పేరం రాము, ఈజీఎస్ కౌన్సిల్ సభ్యులు అందెయాకయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, ఎంపీటీసీ కుందూరు విజయలక్ష్మి అమరేందర్‌రెడ్డి, కోఆప్షన్‌మెంబర్ నజీర్, ఎంపీటీసీ యాదమ్మ, వీరారెడ్డి, లక్ష్మీదేవి, నారాయణరెడ్డి, మండలపార్టీఉపాధ్యక్షుడు కీసర ఉమేందర్‌రెడ్డి, చెంచు రాజిరెడ్డి, బాకిప్రేమ్‌కుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.



# డీసీసీబీ బ్యాంక్ లోన్లపై రైతులకు అవగాహన




స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు29, ప్రభాతవార్త: మండలంలోని తాటికొండ గ్రామంలో డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ మహబూబి అధ్యక్షతన లోన్లపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ రెండు ఎకరాల పైన భూమి కలిగిన రైతులు ఏ బ్యాంకులో కూడా లోను లేకుండా ఉంటేనే వారికి సివిల్‌స్కోర్ పెరుగుతుందన్నారు. ఎటువంటి లోను లేకుండా ఉన్నటువంటి రైతులకు సంబంధించిన పాన్‌కార్డు, ఆధార్‌కార్డు, పట్టాదారుపాస్‌పుస్తకాల జిరాక్స్‌ల ద్వారా తమ బ్యాంకులో లోన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మేనేజర్ మహబూబి మాట్లాడుతూ 1917లో బ్యాంకు ప్రారంభమైందని, ఇప్పటివరకు బ్యాంకులోని ఎస్బీ అకౌంట్‌లో పదివేల మంది రైతులు ఖాతాదారులుగా ఉన్నారని తెలిపారు. ఎలిజిబిలిటి కలిగిన ప్రతీ రైతుకు లోను ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని, బ్యాంకు మేనేజర్‌తెలియచేశారు. సమావేశంలో నోడల్ ఆఫీసర్ కోటేశ్వర్, సూపర్‌వైజర్ ప్రసాద్, సీఈవో ముగ్దుం, డైరెక్టర్ వక్కల లక్ష్మీ, రైతులు పాల్గొన్నారు.

# వెల్ది గ్రామంలో కార్డెన్ సెర్చ్

రఘునాథపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త: మండలంలోని వెల్ది గ్రామంలో సోమవారం ఏసీపీ రఘుచందర్ ఆధ్వర్యంలో కమ్యునిటి పోలీసింగ్ నిర్వహించారు. వెల్ది గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ కొయ్యడ మల్లేశ్ అధ్యక్షత వహించగా ఏసీపీ డి.రఘుచందర్ మాట్లాడుతూ యువత మతుత పదార్థాలకు బానిస కావద్దని, మద్యంసేవించి, హెల్మెట్ ధరించకుండా, నెంబర్‌ప్లేట్లు లేకుండా వాహనాలునడుపరాదని, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిత వ్యక్తులపట్ల పోలీసులకు సమాచారం అందించాలని, అలాగే గణపతి మండపాలకు అనుమతి తప్పకుండా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రఘునాథపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ సీఐలు వినయ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐలు వీరేందర్, శ్రవణ్‌కుమార్, ఏఎస్ఐ జయకుమార్, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.



# సమాజ అభిమానాన్ని చురగొనడానికే తొలిమెట్టు

## మండల విద్యాధికారి ఏ.దేవా నాయక్

## తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త**

గుణాత్మక విద్యను అదించడానికి పాఠశ్రాలల్లో పటిష్టమైన పర్యవేక్షణ ఏర్పరచి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వాలు తొలిమెట్టు అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మండల నోడల్ అధికారి మీసా రాజమల్లయ్య తెలిపారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గాను మండల నోడల్ అధికారి అధ్యక్షతన ప్రణాళిక రూపొందించడానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల రిసోర్స్ పర్సన్ మరియు సిఆర్‌పిలతో సోమవారం కాటారం జెడ్పీహెచ్‌యస్ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. మండల విద్యాధికారి ఏ.దేవా నాయక్ మాట్లాడుతూ..సమాజ అభిమానాన్ని చురగొనడానికి తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించాలని తెలిపారు. ప్రణాళిక కార్యక్రమ వివరాలను, మానిటరింగ్ విధానాలను, భోధనాభ్యసనాలతో ఏర్పడిన అంతరాలను తొలగించడానికి సలహాలిస్తూ ప్రజాస్వామిక వాతావరణంలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో ధన్వాడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.రాజబాబు, ఆర్‌పిలు రఘునందన్, ఎన్.సత్యనారాయణ మరియు తిరుపతి, సిఆర్‌పిలు రవిశంకర్, తిరుపతి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీ కవితపై విమర్శలు అర్ధరహితం

## నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

## టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి

**కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త**



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బిజెపి చేస్తున్న విష ప్రచారం, మానసిక యుద్ధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సింగిల్ విండో ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు. కేసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూస్తూ ఓర్వలేక బిజెపి నాయకులు కుట్రలు చేస్తున్నారన్నారు. రాజకీయ దురుద్దేశ్యంతో పాదయాత్రలు చేస్తే ప్రజల నుండి వ్యతిరేఖత ఎదురవుతుందన్నారు. అప్రజాస్వామిక పద్ధతుల్లో వివిధ రాజ్యాంగ సంస్థలను తమ జేబు సంస్థలుగా మార్చుకొని సొంత పనులకు వినియోగిస్తూ, ప్రజాస్వామ్యాన్ని భ్రష్టుపట్టించిన బిజేపిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. సిఎం కేసిఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకనే దుష్ప్రచారం బిజెపి చేస్తుందన్నారు. దేశంలో బిజెపి పాలనకు వ్యతిరేఖ పవనాలు వీస్తున్నాయని, ఆ నైరాశ్యంలో ఏంపాలుపోక ఆరోపణలు గుప్పిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ కవిత జోలికి వస్తే యావత్ తెలంగాణ కన్నెర్ర చేస్తుందని హెచ్చరించారు. బతుకమ్మ సంస్కృతిని ప్రపంచ వ్యాప్తంగా గుర్తించేలా చేసిన ఎమ్మెల్సీ కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర సహాయ మంత్రి కిషన్ రెడ్డి, ఎంపి అరవిందలు నిరాధారమైన ఆరోపణలు గుప్పించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడితే తెలంగాణ ప్రజలు బిజేపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని మండిపడ్డారు. లీకుల పేరుతో, నిరాధారమైన కేసుల పేరుతో వేధించాలని చూస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈసమావేశంలో సింగిల్ విండో వైస్ ఛైర్మన్ దబ్బెట స్వామి, టిఆర్ఎస్ సీనీయర్ నాయకులు దబ్బెట రాజేష్, టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు డోలి అర్జయ్య, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో ప్రవేశానికి సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలి

## గిరిజన బాలికల కళశాల ప్రిన్సిపాల్ చైతన్య

**కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త**

తెలంగాణ ట్రైబల్ వేల్ఫేర్ రెసిడెన్షియలన కాటారం బాలికల కళశాలలో 2022-23 విద్యా సంవత్సరానికి గాను సెప్టెంబర్ 1వ తేదీన విద్యార్థినీలు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని ప్రిన్సిపాల్ ఎన్.చైతన్య సోమవారం ప్రకటనలో తెలిపారు. కళశాలలో ఎంపిసీలో ఎస్టీలకు 12, ఎస్సీకి 1, బిపిసీలో ఎస్టీకి 4 సీట్లు, ఒకేషనల్ ఫిజియోథెరపిలో ఎస్టీకి 13, బిసీ 1, ఎస్సీకి 1 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. కావున ఆసక్తి గల విద్యార్థినీలు వారి యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్రదించాలని తెలిపారు.

# బస్ సర్వీసును నిలుపుదల చేయడం సరైంది కాదు

## బిఎస్‌పి మండల కన్వీనర్ కలుగూరి వెంకట్



**పలిమెల, ఆగష్టు 29, ప్రభాతవార్త**

పెద్దపల్లికి సిఎం కేసిఆర్ వస్తున్నాడని పలిమెలకు వచ్చే బస్సు సర్వీసును నిలుపుదల చేయడం సరైంది కాదని బిఎస్‌పి నాయకులు అన్నారు. సోమవారం పలిమెల మండలకేంద్రంలో బిఎస్‌పి మంథని నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న ఆదేశాల మేరకు విలేకరుల సమావేశాన్ని మండల కన్వీనర్ కలుగూరి వెంకట్ నిర్వహించా మాట్లాడారు. ప్రజల సంక్షేమమే పార్టీకి ముఖ్యమని చెప్పే ప్రభుత్వం కేవలం పార్టీ మీటింగ్‌లకు బస్సులను ఉపయోగించుకొని సాధారణ ప్రజానీకానికి ఇబ్బంది పెట్టడం దారుణమని అన్నారు. ఈసమావేశంలో పలిమెల మండల సెక్టార్ అధ్యక్షుడు తోలెం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి జనగామ రామ్మూర్తి, మండల కో-కన్వీనర్ దుర్గం గోపి పాల్గొన్నారు.

# విఆర్ఏలకు పోస్టల్ ఉద్యోగుల సంఘీభావం

## మరణించిన విఆర్ఏలకు నివాళులర్పించిన విఆర్ఏలు




**కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త**

సిఎం కేసిఆర్ విఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెవేర్చాలని గత 36రోజులుగా విఆర్ఏలు నిరవధిక ధీక్ష చేపడుతున్న కానీ ప్రభుత్వం జాప్యం చేస్తుందని విఆర్ఏల జిల్లా జాక్ కో-ఛైర్మన్ బందెల జితేందర్ అన్నారు. ధీక్ష శిభిరం వద్ద గత 36రోజులలో మరణించిన విఆర్ఏలకు నివాళులర్పించారు.

అదేవిధంగా పోస్టల్ శాఖ ఏఐజిడిఎస్‌యు సంఘం పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం ఆల్ ఇండియా తపాల ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా కార్యదర్శికుడుదుల కిష్టయ్య మాట్లాడుతూ.. విఆర్ఏలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు సాధించుకునే న్యాయం అయిన పోరాటంలో తమ మద్ధతు ఉంటుందని సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐజిడిఎస్‌యు గౌరవ అధ్యక్షులు మూల పుల్లారెడ్డి, సభ్యులు తుల్సె గారి మల్లయ్య, భాస్కర్, అశోక్, మహేష్ మరియు విఆర్ఏల జిల్లా కో-ఛైర్మన్ బందెల జితేందర్, జిల్లా కో-కన్వీనర్‌లు బొద్దు సతీష్, రాసమల్ల రమాదేవి, మండల ఛైర్మన్ పట్టి లక్ష్మయ్య, కో-ఛైర్మన్ భక్తు తిరుపతి, ప్రధాన కార్యదర్శి పప్పుల రాజేశ్వర్, కన్వీనర్ గజ్జెల సమ్మయ్య, విఆర్ఏలు గడ్డం సమ్మయ్య, బొల్లి శ్రీనివాస్, రఘురాం, వెంకటేష్, రామలక్ష్మి, నాగరాజు, రాకేష్, వెంటకస్వామి పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి చేయూత



**మల్హార్‌రావు, ఆగష్టు 29, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన షేక్ హుజూర్ బీ ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని తాడిచర్ల గ్రామ రెండవ వార్డు సభ్యులు బండి స్వామి, తూండ్ల రాజయ్యతో కలిసి సోమవారం పరామర్శించి ఓదార్చారు. 25కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయాన్ని అందజేసి భరోసా కల్పించారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. నిరుపేద కుటుంబానికి మరికొంత మంది దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఫెన్షన్ జాబితాను ఏర్పాటు చేయాలని వినతి



**పలిమెల, ఆగష్టు 29, ప్రభాతవార్త**

పలిమెల మండలానికి మంజూరైన ఫెన్షన్‌ల జాబితాను పలిమెల మండలకేంద్రంలోని ఎంపిడిఓ, తహశీల్దార్ కార్యాలయాల్లో ప్రదర్శించకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఎంపిపి కురుసం బుచ్చక్క జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. పలిమెల మండలం నూతనంగా ఏర్పడి ఆరు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు కార్యాలయాలు పలిమెల మండలకేంద్రంలో ఏర్పాటు చేయకపోవడం వల్ల మండల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారన్నారు.

పరుకు మాత్రమే పలిమెల మండలం కానీ అన్ని కార్యకలాపాలకు మాత్రం మహదేవపూర్ రావాల్సి వస్తుందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపిపితో పాటు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దండెర రాజేందర్ పాల్గొన్నారు.

# సిఎం సభకు తరలిన టిఆర్ఎస్ శ్రేణులు

**కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తలపెట్టిన సిఎం కేసిఆర్ బహిరంగ సభకు సోమవారం కాటారం మండల నుండి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, కాటారం ఎంపిటీసీ తోట జనార్ధన్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌ల ఆదేశాల మేరకు మండల నుండి టిఆర్ఎస్ శ్రేణులతో అధిక సంఖ్యలో తరలి వెళ్లినట్లు మండల అధ్యక్షుడు తోట జనార్ధన్ తెలిపారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అండర్ 19 బాస్కెట్ బాల్ పోటీలు



**భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త**

జాతీయ క్రీడా దినోత్సవంను పురస్కరించుకొని పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆద్వర్యంలో అండర్ 19 బాస్కెట్ బాల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లా యువజన క్రీడల అధికారి బుర్ర సునిత ముఖ్య అతిధిగా హాజరై మేజర్ ద్యాన్ చంద్ చిత్ర పటంకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, సీనియర్ క్రీడాకారులు ఎండి సలీం, తిరుపతి, శరత్, శ్యాం, ప్రణయ్, అఖిల్ పాల్గోన్నారు.

# సోషల్ మీడియా ఇంచార్జీగా కరుణాకర్‌రావు

**భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి పట్టణ సోషల్ మీడియా ఇంచార్జీగా పొలసాని కరుణాకర్‌రావును తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షుడు యాంసాని నాగరాజు నియమించినట్లు తెలిపారు. తన నియామకంకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# బదిలీ ఉద్యోగులకు ఘనసన్మానం



**భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఉద్యోగులు, అధికారులు ఇతర ప్రాంతాలకు బదిలీ కాగా సన్మాన కార్యక్రమంను నిర్వహించారు. పిహెచ్‌సి డాక్టర్ రవికుమార్, ఉద్యోగులు లీలావతి, కరీనా, సీతల్‌సింగ్, ప్రేమలత తదితరులు ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పిహెచ్‌సిలో జరిగిన కార్యక్రమంలో బదిలీ అయిన అధికారులు, ఉద్యోగులను శాలువా కప్పి సన్మానం చేయగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి మాట్లాడుతూ కరోనా సమయంలో భూపాలపల్లి పిహెచ్‌సి పరిధిలో విశిష్ట సేవలను అందించారని, వారు ఇతర ప్రాంతాలకు వెళ్లిన మెరుగైన సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, హెచ్‌ఎస్ బృందా, నవీనా, సరోజ, స్వప్న, స్వాతి, చంద్రకళ, రమ, ప్రభాకర్, రాజు, రూపేష్, గీత, క్రిష్ణవేణి తదితరులు పాల్గోన్నారు.

# సోషల్‌మీడియా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్-చార్జిగా దండుశ్రీనివాస్

**జనగామ టౌన్, ఆగస్టు29, ప్రభాతవార్త:**



జనగామ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దండు శ్రీనివాస్‌ని సోషల్‌మీడియా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమిస్తు బీజేపీ రాష్ట్ర పార్టీ నిర్ణయించింది. ఈమేరకు బీజేపీ సోషల్ మీడియా సెల్ రాష్ట్ర కన్వీనర్ ఏర్పుల వెంకటరమణ నియామకపత్రం అందించారు. దండుశ్రీనివాస్ కాకతీయ యూనివర్శిటీలో ఎల్‌ఎల్‌బి పూర్తిచేసి ఏబీవీపీ వరంగల్‌జిల్లా కన్వీనర్‌గా పనిచేశారు. గత రెండు దశాబ్ధాలుగా బీజేపీలో చురుకైన పాత్ర పోషిస్తూ గత ఆరుసంవత్సరాలుగా జనగామ జిల్లాసోషల్ మీడియాకన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తరుపున ఫీల్మ్‌సెన్సార్ బోర్డు మెంబర్‌గా కూడా విధులునిర్వర్తిస్తున్నారు. ఈసందర్భంగా దండుశ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఈబాధ్యత అప్పగించిన రాష్ట్ర కన్వీనర్ ఏరుపుల వెంకటరమణకు తననియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌కు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పీవీ.శ్యాంసుందర్‌కు, జనగామ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సహచర కారయకర్త సమీష్టి కృషితో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంపై బీజేపీ జెండా ఎగురవేయడంలో సోషల్ మీడియా సెల్ తనవంతుకృషి చేస్తుందని పేర్కొన్నారు.

# పిఏసిఎస్ ఇంచార్జ్ సిఈఓను తొలగించాలి

## కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న రైతులు
## పూర్తి స్థాయి సిఈఓను నియమించాలి..
## పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు



**మల్హర్‌రావు, ఆగష్టు 29, ప్రభాతవార్త**

తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పిఏసిఎస్) ఇంచార్జ్ సిఈఓను తొలగించాలని పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు సోమవారం ప్రకటనలో పేర్కోన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఇంచార్జ్ సిఈఓ సతీష్ రైతులకు అందుబాటులో ఉండకపోవడంతో రైతులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని, గత రెండు సంవత్సరాల కాలం నుంచి ఇంచార్జ్ సిఈఓనే కొనసాగిస్తున్నారని రైతులకు పంట రుణాలు, ఎల్టీ రుణాల సంతకాలు పెట్టవలసి ఉంటుందని రెండు సంవత్సరాల నుండి రైతులు సంఘ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అవస్థలు పడుతున్నారని అన్నారు. సిఈఓ అందుబాటులో ఉండడం లేదని ప్రస్తుతం ఇంచార్జ్‌గా ఉన్న సిఈఓ సతీష్ అటు కాటారం సిఈఓగా వేతనం తీసుకుంటూ తాడిచర్ల పిఏసిఎస్‌లో అందుబాటులో ఉండకుండా ఖర్చుల పేరుతో నెలకు పదివేల రూపాయలు తీసుకుంటున్నారని ఆరోపించారు. కాటారం, తాడిచర్ల రెండు కార్యాలయాల్లో రెండు వేతనాలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సంఘ కార్యాలయాలకు సంబంధించిన ముఖ్యమైన ఫైళ్ల కార్యాలయంలో పెట్టకుండా తన ఇంటి దగ్గర పెట్టుకుంటూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలు దాటిన కూడా ఎంసీ మీటింగ్ పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడన్నారు. ఇప్పటికైనా సొసైటీలో ఉన్న నలుగురి సిబ్బందిలో ఒకరికి సిఈఓగా బాధ్యతలు అప్పగించి పూర్తి స్థాయి సిఈఓగా రైతులకు అందుబాటులో ఉండేటట్లు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి

## రేగొండ ఎస్ఐ ననిగంటి శ్రీకాంత్ రెడ్డి

**రేగొండ, ఆగష్టు 29, ప్రభాతవార్త**



వినాయక మండపాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని రేగొండ ఎస్ఐ ననిగంటి శ్రీకాంత్ రెడ్డి సోమవారం ప్రకటనలో పేర్కోన్నారు. ఉత్సవ కమిటీ సభ్యుల ఫోన్ నెంబర్‌లు పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలని తెలిపారు. రాత్రి సమయంలో కమిటీ సభ్యులు మండలపంలోనే నిద్రించాలన్నారు. మండపాల దగ్గర ఏది జరిగినా పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు. డిజే సౌండ్‌లకు అనుమతులు లేవన్నారు. మైకులలో, సౌండ్ బాక్సులలో సౌండ్ అధికంగా పెట్టరాదన్నారు. మట్టి విగ్రహాలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఇతర మతస్తులను కించపరుచకుండా అల్లర్లు, ఘర్షణలకు తావు లేకుండా నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా జరుపుకోవాలన్నారు. విద్యుత్ అధికారుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా మండపాల సమీపంలో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేయ్యాలని సూచించారు.

# ఇన్నర్‌విల్ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు




**చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త**

పేద విద్యార్థులు, ప్రజల కోసం ఏర్పాటు చేసిన క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని క్లబ్ అధ్యక్షురాలు బండారి భార్గవి అన్నారు. ఈ మేరకు క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా 15వేల రూపాయల విలువగల కార్పేట్లు నోట్ పుస్తకాలు విద్యార్థులకు అందించారు. అలాగే వారికి క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో సంస్థ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందివ్వడం జరిగిందన్నారు.అలాగే త్వరలోనే ఉప్పరపల్లి గ్రామంలో నేత్ర వైద్యశిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. కాగా గత కొన్ని సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థుల సంక్షేమానికి సహకరించిన నిర్వాహకులను పాఠశాల హెచ్‌ఎం ఫ్లోరెన్స్ సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. సంస్థ పూర్వ అధ్యక్షురాలు లావణ్య భవాణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, రవికుమార్, మాధవి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పలువురిని పరామర్శించిన జడ్పీటీసీ గుడివంశీధర్

**లింగాలఘణపురం, ఆగస్టు29, ప్రభాతవార్త:**



లింగాలఘణపురం మండలం నవాబుపేట గ్రామంలో కొద్దిరోజులుగా సీనియర్ నాయకులు, నియోజకవర్గ వర్క్సకమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్ జ్వరంతో బాధపడుతుండగా ఆయన స్వగృహానికి తెరాస యువనేత, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి వెళ్లి పరామర్శించారు. అలాగే వడిచర్లలో తెరాస ఎస్సీసెల్ నాయకులు గండి శ్రీను బాబాయి నాయకులు గండి చన్ని సోమయ్య అనారోగ్యసమస్యతో బాధపడుతుండగా వారిని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసహాయం అందించారు. ఇటీవల తెరాస మహిళ నాయకురాలు సాతేల్లి సంతోష ఆక్సిడెంట్ అయ్యి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీతోపాటు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు దూసరి గణపతి, జయరాజేశ్వర్, కడారికృష్ణ, గండి మంగమ్మ, యాదగిరి, పాక్స్ చైర్మన్ ఋషిగంపల ఉపేందర్, దిశకమిటీ సభ్యురాలు భాగ్య, బోయిని రాజు, మార్కెట్ డైరెక్టర్ ఋషిగంపల ఆంజనేయులు, మండలపార్టీ ఉపాధ్యక్షులు జె.ఆనంద్, యాకన్న, గుర్రం బాలరాజు, గోపాల్‌దాస్,ఉపేందర్, గండిశ్రీను, దయ్యాల గణే, మనోహర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**

*మరిపెడ, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథి గృహావరణలో సిపిఐ పార్టీ పట్టణాధ్యక్షులు ఎండీ రషీద్ అధ్యక్షతన రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 4 నుండి 7 వరకు హైద్రాబాద్‌లోని శంషాబాద్‌లో సిపిఐ రాష్ట్ర మహాసభలు జరుగుతాయన్నారు. ఈ సభకు జిల్లా నలుమూలల నుండి అత్యధికంగా ప్రజలు హాజరయ్యేందుకు పార్టీ నాయకులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ హామీలైన బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా, కాజీపేటలో రైల్వే కోచ్ ఏర్పాటుచేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ గౌడ్, యాకయ్య, వెంకన్న, వెంకటేష్, రమేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

*ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:*

జిల్లా వ్యాప్తంగా ఈ నెల 31 నుండి భక్తి శ్రద్ధల నడుమ ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి మండపాలను ఏర్పాటు చేసుకోనేవారు పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా మండపాలను ఏర్పాటుచేసుకొని స్థలాల కోసం అధికారుల అనుమతులు పొందాలన్నారు. విద్యుత్ శాఖ అనుమతితో మండపాలకు విద్యుత్ పొందాలని మండపాల వద్ద బాధ్యత వహించే వారి సెల్ నెంబరుతో పాటు పూర్తి సమాచారాన్ని అందచేయాలన్నారు.



# హరితాహార లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక**

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

జిల్లాలో వివిధ శాఖలకు కేటాయించిన హరితాహార లక్ష్యాలను నిర్ణీత కాలంలో పూర్తి స్థాయిలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న బయోమెట్రిక్ విధానాన్ని తిరిగి వినియోగంలోకి తేవాలన్నారు. జిల్లా, మండల స్థాయి కార్యాలయాల్లో సిసి కెమెరాలను అందుబాటులోకి తీసుకురావాలని తద్వారా వాస్తవాలను తెలుసుకోవడంతో పాటు పూర్తి భద్రత ఉంటుందన్నారు. రాత్రి సమయంలో కూడా అంతరాయం లేకుండా సిసి కెమెరా పనిచేసే విధంగా ఏర్పాటుచేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, తదితర ఫర్నీచర్ తప్పనిసరిగా ఉండాలని, ప్రధానంగా మహిళా ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఎం. డేవిడ్, అభిలాష అభినవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు**

*బయ్యారం, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖ ల ద్వారా అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షురాలు ఆంగోతు బిందు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, కిడ్నీ రోగులకు, 57 సం॥లు నిండిన బిడి, కల్లుగీత కార్మికులకు ఆసరా ఫించన్లను మంజూరు చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు ఆంగోత్ శ్రీకాంత్ నాయక్, ఎంపీటీసి సోమేష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోలెబోయిన వెంకటేశ్వర్లు, సర్పంచులు చింత వెంకటరమణ, వట్టం లక్ష్మణ్ రావు, వాంకుడోతు జగన్, తేళ్లం వెంకన్న, గుగులోతు రాజు, ముడిగ వజ్జయ్య, ఆగెల్లి వెంకన్న, సీతారాములు, స్వరూప, మణెమ్మ, సుబద్ర, తదితరులు పాల్గొన్నారు.



# గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేయాలి

*చిన్నగూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమలకు అమలు చేస్తున్న గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేసి ఆర్థికంగా బలోపేతం చేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ నివాసంలో సంఘం నాయకులతో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన మొదటి విడత గొర్రెల పంపిణీలో అవకతవకలు జరిగాయని, ముసలి, చిన్నపిల్లలు, నాసిరకం గొర్రెలు లబ్దిదా రులకు ఇవ్వడం వలన ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని దీంతో డబ్బులన్నీ దళారులు, అధికారులు, ఏజెంట్లు కాజేశారన్నారు. ఇప్పటికైనా ప్రనభుత్వ దృష్టికి తీసుకెళ్లి నగదు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు నూకల గంగరాజు, బొమ్మ లింగమూర్తి, బొల్లు వెంకన్న, బొల్లు లింగయ్య, వల్లపు ఎల్లయ్య, చిత్తారి యాకన్న, రొట్టెల యాకన్న, నరిగె మల్లయ్య, జక్కుల యాకన్న, సూరబోయిన లింగన్న, తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కె. శశాంక**

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా రెండు వారాల కంటే ఎక్కువ రోజులు పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి ద్వారా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు సమస్యల పరిష్కారం చేయాలని కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు విన్నవించుకున్న సమస్యల పత్రాలను పరిశీలించిన పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఎం. డేవిడ్, అభిలాష అభినవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.



# ఆహార పదార్థాలపై జిఎస్‌టీ వేటు సిగ్గుచేటు

**- ఎన్డీ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్**

*మహబూబాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం ప్రజల కనీస నిత్యావసర వస్తువులైన ఆహార పదార్థాలపై ఐదు శాతం జిఎస్టీ విధించడం సిగ్గు చేటని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి తహాశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకే పన్ను విధానంతో పేద, మధ్యతరగతి ప్రజానీకంపై పన్నుల భారాన్ని మోపుతూ ఆదాయాన్ని ధనిక వర్గాలకు దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వం ద్వంద్వ రీతిని ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను భారీ స్థాయిలో పెంచి ఆయిల్ కంపెనీలకు లాభాల పంట పండిస్తూ మరోవైపు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ధరలు తగ్గిస్తామని చెప్పిన పాలకులు అధికారంలోకి వచ్చిన వెంటనే ధరలు పెంచి దోచుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న, నాయకులు పూనం ప్రభాకర్, ముల్కూరి జగ్గన్న, కొత్తపల్లి రవి, ముంజంపల్లి వీరన్న, బిల్లకంటి సూర్యం, భాస్కర్ రెడ్డి, పైండ్ల యాకయ్య, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రాములు, కట్టయ్య, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మీ పథకం ఓ వరం

పెద్దవంగర,ఆగష్టు 29,ప్రభాతవార్త

పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఓ వరమని యంపిపి ఈదురు రాజేశ్వరీ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని గట్లకుంట గ్రామ పంచాయితీ అవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన తొమ్మిది మంది లబ్దిదారులకు జడ్పీటిసి శ్రీరాం జ్యోతిర్మాయిసుధీర్‌బాబు, సర్పంచ్ చింతల భాస్కర్‌లతో కలిసి చెక్కులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల్ని కన్నతల్లి దండ్రుల ఆర్థిక కష్టాలను తీర్చడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ పథకానికి శ్రీకారం చుట్టి రాష్ట్రంలో గొప్పగా ఆమలు చేస్తున్నారని.పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ది పథకాలకు రూపకల్పన చేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అమలు చేస్తున్న బంగారు తెలంగాణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో గ్రామాలను అభివృద్ది చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ,నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పెద్దవంగరలో

పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఓ వరమని యంపిపి ఈదురు రాజేశ్వరీ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని గట్లకుంట గ్రామ పంచాయితీ అవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన తొమ్మిది మంది లబ్దిదారులకు జడ్పీటిసి శ్రీరాం జ్యోతిర్మాయిసుధీర్‌బాబు , సర్పంచ్ చింతల భాస్కర్‌లతో కలిసి చెక్కులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల్ని కన్నతల్లి దండ్రుల ఆర్థిక కష్టాలను తీర్చడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ పథకానికి శ్రీకారం చుట్టి రాష్ట్రంలో గొప్పగా ఆమలు చేస్తున్నారని.పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ది పథకాలకు రూపకల్పన చేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అమలు చేస్తున్న బంగారు తెలంగాణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో గ్రామాలను అభివృద్ది చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ,నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



ఖానాపురం, ఆగష్టు 29, ప్రభాతవార్త

లోలెవల్ విద్యుత్ వల్ల రైతుల మోటర్లు కాలిపోతున్నాయని విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతులు ధర్నా చేసిన సంఘటన మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో సబ్‌స్టేషన్ ముందు సోమవారం రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పాఖాల ఫీడర్‌కు గత ఆరు నెలల నుండి లోలెవర్ విద్యుత్ ఇవ్వడం వల్ల విద్యుత్ మోటర్లు కాలిపోవడంతో పాటు విద్యుత్ సక్రమంగా రావడం లేదని దాని వల్ల పంటలు ఎండిపోతున్నాయని రైతులు అన్నారు. పాఖాల ఫీడర్ ట్రాన్స్‌ఫారమ్ కెపాజిటి వెంటనే పెంచాలని రైతులు అన్నారు. అనంతరం అక్కడికి చేరుకున్న విద్యుత్ అధికారులు సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమింప చేశారు.

## అమ్మలాంటి తెలుగు భాషను రక్షించుకుందాం

### ఆచార్య బన్న ఐలయ్య

ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 29, ప్రభాతవార్త:

ఆర్ట్స్ కళాశాలలో తెలుగు విభాగం శాఖాధిపతి డాక్టర్ చిర్ర రాజు గౌడ్ అధ్యక్షతన తెలుగుభాషా దినోత్సవం జరిగింది. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమృతం లాంటి నా తెలుగు భాష లాంటి భాషను ఇటాలియన్ వర్తకులు తెలుగుభాషను ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా పిలుస్తుంటే మనమేమో పరాయి భాషల వెంట పోతున్నామని, ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో తెలుగుభాష అనేది కనుమరుగై పోయే అవకాశం ఉందన్నారు. మనం అందరం స్కూల్‌లో ప్రాథమికస్థాయి నుంచితెలుగు విద్యను తప్పనిసరిగా నిర్బంధంగా ప్రవేశపెట్టే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజలందరు కలిసి తెలుగుభాషను రక్షించాలని వారు కోరారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ హనుమంతు, డాక్టర్ చిర్రరాజు, డాక్టర్ మామిడి లింగయ్య,డాక్టర్ కర్రె సదాశివ, కళాశాల ఏఆర్ కృష్ణయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సొంటిరెడ్డి



నెక్కొండ, ఆగష్టు 29, ప్రభాతవార్త

నెక్కొండ పట్టణానికి చెందిన చిదురాల హైమావతి అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లర్పించి వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించిన పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మైపాల్‌రెడ్డి, బెజ్జంకి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్ కార్యాలయం ముందు వీఆర్ఏల నిరసన

జనగామ టౌన్, ఆగస్టు29, ప్రభాతవార్త:

రాష్ట్రంలో వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న వీఆర్ఏలు 36వ రోజుకు చేరుకున్న సందర్భంగా జనగామ మండల వీఆర్ఏలు మరింత ఉత్సాహంగా అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా వీఆర్ఏ జాక్ కన్వీనర్‌లు ఐల మల్లేశ్, శ్రీధర్ మాట్లాడుతూ వీఆర్ఏలు గత 36రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన పేస్కేల్ జీవోను వెంటనే విడుదల చేయాలన్నారు. అర్హులైన వారికి ప్రమోషన్ ఇవ్వాలని, వయసుపైబడిన వీఆర్ఏ వారసులకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం నుంచిఎలాంటి సానుకూల స్పందన లేనందున రాబోయే రోజులలో సమ్మె మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో వీఆర్ఏ మండల అధ్యక్షుడు జలేందర్‌రెడ్డి, జనగామ జిల్లా కోకన్వీనర్ వెంకటేష్, శ్రీనివాస్, ఐలయ్య, శ్రీధర్, రజిత, ప్రసాద్, సౌమ్య, నర్సయ్య, తులసమ్మ, రమేష్, ఉప్పలయ్య, దివాకర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.






## ఆవుపేడతో తయారైన వినాయక విగ్రహాల పంపిణీ



నెల్లికుదురు,ఆగష్టు 29,ప్రభాతవార్త

రసాయన పదార్థంలతో తయారుచేసిన వినాయకుని విగ్రహాలకంటే,వెంటనే నీటిలో కరిగిపోయ్యే కాలుష్యంలేని ఆవుపేడతో తయారుచేసిన వినాయక విగ్రహాలు ఎంతో మేలని తెలంగాణ రాష్ట్ర గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ ఆగర్వాల్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రసాయనాలతో తయారు చేసిన వినాయక విగ్రహాల వలన నీటిలో ఉండే ప్రాణులకు నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. దీనికితోడు నీటిలో కరగడానికి కూడ ఎక్కువ సమయం పడ్తుందన్నారు. ఈ క్రమంలో నీటిలో త్వరగా కరిగి, ఏలాంటి నష్టం లేకుండా ఉండేందుకుగాను గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో గోమాత ఆవుపేడతో తయారు చేసిన విగ్రహాలను తయారుచేసి వినాయక చవితి పర్వ దినాన్ని పురష్కరించుకుని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా స్థానిక పోలీస్‌స్టేషన్లో గోశాల ప్రతినిధులతో ప ంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హోం గార్డు రఘు,పోలీసులు సోమలింగం పాల్గొన్నారు.

## దయన్న ప్రజా జీవితానికి 40 ఏండ్లు పుస్తకావిష్కరణ



పెద్దవంగర,ఆగష్టు 29,ప్రభాతవార్త

పల్లెల కన్నీటిని తుడిచే గొప్ప మనసున్న నాయకుడని,లక్షలాదిమంది ప్రేమను నింపుకున్న ఓటమి ఎరుగని మహా నాయకుడు దయన్నా శేఖర్ అన్నారు.'దయన్న ప్రజా జీవితానికి 40 ఏండ్లు'అనే పుస్తకాన్ని సోమవారం తొర్రూర్ జడ్పి ఉన్నత పాఠశాలలో వంద అడుగుల జాతీయ జెండావిష్కరణలో బాగంగా మంత్రి చేతుల మీదుగా అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రచించిన పుస్తకంలో దయన్న మీద ఉన్న అభిమానాన్ని పుస్తక రూపంలో చాటానని,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాజకీయంగా ఎదుర్కొన్నటువంటి ఎన్నో కష్టసుఖాలను తెలియజేస్తూ,తన దాంపత్య జీవితాన్ని వివరిస్తూ,ప్రజల గుండెల్లో నిలిచిపోయిన తన ఓటమెరుగని జీవితాన్ని వర్ణిస్తు దయన్న అడుగు పెట్టిన ఏ ప్రాంతమైన సస్యశ్యామలంగా,పచ్చని పంట పైరులతో ప్రజలు ఆనందంగా ఉంటారని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ విలేకరి బిఆర్ లెనిన్,దూలం శ్రీనివాస్,జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుబాష పరిరక్షణకు పూనుకోవాలి

నెక్కొండ, ఆగను 29, ప్రభాతవార్త

తెలుగుబాషా పరిరక్షణఖు, వాడుకబాషాభివృద్ధికి తెలుగు బాషాఉపాధ్యాయులు పూనుకోవాలని తెలంగాణ విశ్రాంతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిలర్ అధ్యక్షుడు నెక్కొండ యూనిట్ అధ్యక్షులు గటికే మల్లయ్య అన్నారు. గిడుగు రామమూర్తి జయంతిని తెలుగుబాషా దినోత్సవాన్ని సోమవారం గ్రామీణ హితకారిణి సేవా సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిడుగు రామమూర్తి వ్యవహారిక బాషాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ప్రతి ఒక్కరు రామ్మూర్తిని ఆదర్శంగా తీసుకొని వ్యవహారికి బాషాభివృద్ధిఖి ప్రచారానికి పూనుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రమేష్, యాకయ్య, సత్యనారాయణ, రాజమౌళి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణిలో తెలంగాణ అగ్రస్థానం

*గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త*

అభాగ్యులను ఆదుకునేందుకు నెలవారి పెన్షన్లు ఇవ్వడంలో తెలంగాణ రా ష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెల 50 లక్షల మందికి 'ఆసరా' పథకం కింద పెన్షన్ల రూపంలో ఆర్థికసాయం అందించం జరుగుతున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని మచ్చర్ల, బ్రాహ్మణపల్లి, కొల్లాపురం, మట్టెవాడ, గూడూరు గ్రామాలలో సోమవారం నిర్వహించిన నూతన పెన్షన్ దారులకు మంజూరు పత్రాల పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ గ్రామాలలో కొత్తగా పెన్షన్లు మంజూరైన 316 మందికి ఆయన మంజూరు పత్రాలు అందజేసారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడు లేని విధంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, బీడి కార్మికులు, గీతకార్మికులు ఇలా ప్రతి నిరుపేదకు సిఎం కెసిఆర్ నేతృత్వంలో పెన ్షన్లు అందజేయడం జరుగుతున్నదన్నారు. ఇంకా పెన్షన్ మంజూరు కాని ఎవరైనా ఉంటే అధైర్య పడాల్సి న పని లేదని, ప్రభుత్వానికి ధరఖాస్తు చేసుకుంటే అర్హులైన వారందరికీ ఆసరా పెన్షన్లు వస్తాయన్నారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మందికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.6.27 లక్షల మొత్తానికి చెందిన చెకు ్కలను ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బానోతు సుజాతమోతీలాల్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, వైస్‌ఎంపిపి వీరన్న, పిఎసిఎస్ చైర్మన్ లింగారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు రహీం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సుధాకర్‌రావు, సంధ్యసూర్యనారాయణ, యాక య్య, రమేష్‌నాయక్, ఎంపిటిసి నూకల రాధిక, ఎంపిడిఓ విజయలక్ష్మి, టిఆర్‌ఎస్‌పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, సురేం దర్‌లతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి

*కేసముద్రం, ఆగస్టు 29, ప్రభాతవార్త*

కేసముద్రం మండల కేంద్రంలోని సరా ్కరు బడి, ఆసుపత్రి స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని సిపిఐ మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శి చొప్పరి శేఖర్, మంద భాస్కర్‌లు ఆరోపించారు. ఈమేరకు పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసారు. కేసముద్రంలో భూముల ధరలకు రెక్కలు రావడంతో భూకబ్జాదారులు ప్రభుత్వ భూములను కూడా వదలకుండా కబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. కేసముద్రం శివారు బ్రహ ంగారి తండాలో ప్రభుత్వ పాఠశాలకు భవనం లేకపోవడంతో 2019లో పాఠశాల భవన నిర్మాణం కొరకు సర్వే నంబర్ 256/156లో దాదాపు నాలుగు గుంటల ప్రభుత్వ స్థలాన్ని అధికారులు కేటాయించారని, అదేవిధంగా మండల కేంద్రంలో సబ్‌సెంటర్, ఫైర్‌స్టేషన్ భవనాల నిర్మాణాల కొరకు కూడా ప్రభుత్వ భూమిని కేటాయించగా ఇట్టి భూములను కబా ్జ చేసేందుకు కొందరు రాజకీయనాయకులు ప్రయత్నిస్తునా ్నరని ఆరోపించారు. ఆయా స్థలాల్లో ఏర్పాటు చేసిన బోర్డులను కూడా తొలిగించారని అన్నారు. వెంటనే రెవెన్యూశాఖ అధికారులు స్పందించి మండలకేంద్రంలోని ప్రభుత్వ భూమల సర్వే చేపట్టి అట్టి భూముల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సాయిచరణ్, బాలాచారి, రవి, రాజేందర్ పాల్గొన్నారు.




## రైతులు ఈకెవైసీ చేయించుకోవాలి

*కేసముద్రం, ఆగస్టు 29, ప్రభాతవార్త*

పిఎం కిసాన్‌యోజన కింద లబ్ధిపొందడం కొరకు రైతులు ఈ కెవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి వెంకన్న కోరారు. మండలంలోని ఇనుగుర్తి గ్రామపంచాయతి కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. కెవైసీ చేయించుకోనివారికి పిఎం కిసాన్ యోజన కింద వచ్చే డబ్బులు రావని తెలిపారు. ఆధార్ కార్డులను ఉపయోగించి మొబైల్ ఫోన్ల ద్వారా, మీసేవా కేంద్రాల ద్వారా రైతులు తప్పని సరిగా తమ పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు ఈ కేవైసీ గురించి రైతులకు తెలియజెప్పాలని, రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్ దార్ల రాంమూర్తి, ఎఇఓ మురళి, రైతుబంధు సమితి సభ్యుడు పింగిలి శ్రీనివాస్, పలువురు రైతులు పాల్గొన్నారు.



## మాతృభాషను గౌరవించుకోవాలి

*కేసముద్రం, ఆగస్టు 29, ప్రభాతవార్త*

మాతృభాషను గౌరవిస్తూ కాపాడుకోవాల్సి న భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సి పాల్ విజయలలిత అన్నారు. తెలుగ భాషాదినోత్స వాన్ని పురస్కరించుకొని సోమవారం గురుకుల పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో దిడుగు వెంకటరాంమూర్తి పంతులు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయలలిత మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తున్నట్లు గానే మన మాతృభాషను కూడా కాపాడుకోవాలన్నారు. తెలుగు భాషను తక్కువ చేసి మాట్లాడకూడదని, తెలుగు భాష గొప్పదనం విశ్వవా ్యప్తమైందని అన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు ఏనాడో చెప్పడం ఇందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సి పాల్ భాగ్యం, ఉపా ధ్యాయులు స్వప్న, వెంకమ్మ, సంగీతలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## కిద్దిపాటి వర్షానికి రాకపోకలు పలుచోట్ల బంద్

*కొత్తగూడ ఆగస్టు 29 ప్రభాతవార్త*

మండలంలో కురిషిన కొద్దిపాటి భారి వర్షానికి పలుచోట్ల వాగులు పొంగి ప్రహిస్తున్నాయి.ముస్మి గ్రామపంచాయితీలోని కర్ణగండికి వెళ్లే దారిలో ఉన్న ముస్మి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండగా పూనుగొండ్ల,కామారం,కర్ణగండి ప్రయాణికులు నిలిచిపోయారు.కొత్తగూడ మండలంలోని గాదెవాగు ప్రవహిస్తుడడంతో గుంతలుగా ఉండి అందులో కొంతమంది చిక్కుకొని వాహనాలు నిల్చిపోవడంతో వాహనాల్లోకి నీరు పోవడంతో భైకులు స్టాట్ కాకపోవడంతో వాటిని నెట్టుకొని పోవాల్సి వస్తుందని చిన్నవర్షానికి కూడా ఇంత ఘోరమా అని అంటు న్నారు.వెంటనే ప్రభుత్వం చొరువ తీసుకొని ఈ గాదెవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు.






## మాజీ ఎంపిపికి మాతృవియోగం

*గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త*

మండలంలోని మర్రిమిట్ట గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్పూరి వెంకన్న మాతృవియోగానికి గురయ్యారు. వెంకన్న సోదరుల తల్లి చెల్పూరి సమ్మక్క (85) అనారోగ్యంతో భాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ విశయం తెలుసుకున్న పలువురు రాజకీయ ప్రముఖులతో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మర్రిమిట్ట గ్రామానికి వెళ్లి సమ్మక్క మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. మాజీ ఎంపిపి వెంకన్న సోదరులను పరామర్శించి సానుభూతి ప్రకటించారు. వెంకన్న సోదరులను పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్, బిజెపి గిరిజన మోర్చా రా ష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ సోదరులు, టిఆర్‌ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి సోదరులు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, ఎంపిపి సుజాతలతో పాటు పలువురు టిఆర్‌ఎస్‌పార్టీ నాయకులు, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామిలతో పాటు పలువురు ఆపార్టీ నాయకులు, బిజెపి మండల అధ్యక్షుడు వాంకుడోతు మోతీలాల్‌తో పాటు పలువురు ఆపార్టీ నాయకులు ఉన్నారు.

## పాఠశాలల ప్రమాణాలు పెంచాలి

*గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త*

విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం పాఠశాలల ప్రమాణాలు పెంచే భాధ్యత నుండి మాత్రం తప్పుకుంటున్నదని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ శ్రీశైలం ఆరోపి ంచారు. టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల్లో సోమవా రం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేకుండా విద్యా ప్రమాణాలు సాధించడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విద్యారంగంలో ధీర్ఘకాలంగా ఉన్న సమ్యలు పరిష్కారానికి నోచుకోకుండా ఉండగా మరిన్ని కొత్త సమస్యలు వచ్చి చేరుతున్నాయని అన్నారు. పాఠశాలల్లో కనీసం పారిశుధ్య సిబ్బందిని కూడా నియమించకపోవడం విచారకరమన్నారు. ప్రతి నెల ఉపాధ్యాయులు వేతనాల కోసం ఉద్యమించాల్సి న పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు రమేష్, విష్ణువర్ధన్, మహబూబలీ, సోమ రవి, ఆదినారాయణ, నర్స య్య, పాల్గొన్నారు.

## పదోన్నతుల షెడ్యూలు విడుదల చేయాలి

*గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త*

ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీల షెడ్యూలును ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి కక్కెర్ల కృష్ణమూర్తి డిమాండ్ చేసారు. మండలంలో డిటిఎఫ్ సభ ్యత్వ నమోదు కార్యక్రమంగా వివిధ పాఠశాలలను సందర్శించి నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఏడు సంవత్స రాలుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు లేకుండా ఉన్నారన్నారు. ఫలితంగా ప్రభుత్వ విద్యారంగం నిర్లక్ష్యానికి గురవుతున్నదన్నారు. రాష్ట్రంలో ఎమ్మీఓ పోస్టులు 580, స్కూల్ అసిస్టెంట్ల పోస్టులు 8వేలు, ఎస్‌జిటి 8500, హెచ్‌ఎంలు 2వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. పైగా ఈ సంవత్స రం నుండి ఆంగ్లమాధ్యమ బోధన ప్రవేశపెట్టిన క్రమంలో సరిపడ గదులు, ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందన్నారు. దీనిని నిరసిస్తూ చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మల్లేష్, మంగిలాల్, శ్రీనివాస్, దేవేందర్‌రాజు, భీముడు పాల్గొన్నారు.

## పదోన్నతుల ద్వారా ఖాళీలు భర్తీ చేయాలి

*గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త*

విద్యాశాఖలో ఉన్న ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రా ష్ట్ర ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య డిమాండ్ చేసారు. మండలంలోని మచ్చర్ల పాఠశాల ఆవరణలో సోమవారం జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖలో ఖాళీగా ఉన్న డిఇఓ, డిప్యూటీ డిఇఓ, ఎమ్మీఓ పోస్టులను అర్హులైన వారికి పదోన్న తులు కల్పించి భర్తీ చేయాలని, విద్యారంగం కుంటుపడకుండా చూడాలని కోరారు. మిగిలిన ఖాళీలను ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయాల న్నారు. ఈ నియామకాలు జరిగేంత వరకు పాఠశాలల్లో విద్యాబోధన కుంటు పడకుండా తాత్కాలిక ఉపాధ్యాయులను నియమించాలన్నారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటించాలని, ఉపాధ్యాయులందరూ నల్లబ్యాడ్జీలతో నిరసన తెలపాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ

# కల్యాణ లక్ష్మీతో ఆడబిడ్డల పెండ్లిళ్లు అర్హులందరికీ పెన్షన్స్





**తొర్రూరు, ఆగష్టు 29, ప్రభాతవార్త**

రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద వంద అడుగుల జాతీయ జెండా అని పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ పేర్కొన్నారు. సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల అవరణలో జాతీయ జేండాను ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్థానిక తెరాస నాయకులు ఘనంగా డప్పుచప్పుల్లతో కోలటల నడుమ స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తొర్రూరు డివిజన్ కేంద్రంలో వంద అడుగుల జాతీయ జేండాను ఆవిష్కరించడం ఎంతో సంతోషకంగా ఉందన్నారు. డాక్టర్ సోమేశ్వర్ రావు ఇతర దాతలు కలిసి కమిటీగా ఏర్పాడి జాతీయ సమైక్యత కోసం ఈ బృహత్ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. తొర్రూరు పట్టణంలో 20 అడుగుల ఎత్తు, 30 అడుగుల వెడల్పుతో సుమారు 20 లక్షల వ్యయమైందని, పట్టణంలో జాతీయ జెండా రెప రెపలాడుతుందన్నారు. దిని నిర్మాణం కోసం డిఆర్డివో, ఇస్రో ఇంకా సంకేతిక సలహాలు, సూచనలు తీసుకోన్నారన్నారు. దీని భద్రత కోసం ఫెన్సింగ్, గార్డెనింగ్ మరియు సీసీ కెమెరాల ఏర్పాటు పోలిస్ ఆధ్వర్యంలో ఉంటుందన్నారు.

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇదే ప్రథమం**

స్వాతంత్ర సమరయోధుడు, గాంధేయవాది శ్రీ పింగిలి వెంకయ్యగారు 1921 సంవత్సరంలో జాతీయ జెండా పతకాన్ని రూపకల్పన చేశారని, జాతీయ పతాకంలో ఉన్న మూడు రంగుల కాషాయం ధైర్యం మరియు ధృడత్వాన్ని, తెలుపు శాంతిని, సత్యమును, ఆకుపచ్చ ఉత్పత్తి, సంపద పెరుగుదల, శుభమును సూచిస్తాయని అన్నారు. దేశ భక్తి, ఐక్యత గుర్తు చేసేది జాతీయ పతాకము. ఇతర దేశాలలో వారి జెండాను పెట్టుకుంటున్నారు. దండయాత్రలు జరిగినప్పుడు మన సంస్కృతి సంస్కారాలను వినాశం చేశారు. విద్యార్థులకు స్వాతంత్ర సంగ్రామం గురించి దేశభక్తి భావాలను తెలియజేయాలని, ప్రతి ఇంటిపై జెండా ఎగరవేసే అవకాశం కల్పించడం హర్షనియం.

**ఆడబిడ్డలకు అండగా తెలంగాణ ప్రభుత్వం..**

స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్‌హౌజ్‌లో జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా క్రీడా దిగ్గజం ధ్యాన్‌చంద్ చిత్ర పటానికి పూలమాల వేసి సాఫ్ట్‌బాల్ క్రీడకారులకు క్రీడ దుస్తులు ,ట్రాక్ షూ పంపిణీ చేశారు. అనంతరం వెలికట్టే, పెద్దవంగర మండలంలోని లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేశారు.

**అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్..**

అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజక వర్గంలోని తొర్రూర్ మండలం వెలికట్ట గ్రామానికి చెందిన లబ్దిదారులకు కొత్తగా మంజూరైన పింఛనుదారులకు జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి మంజూరు పత్రలను అందజేసి మాట్లాడారు. కరోనా కష్టకాలంలో కూడా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అగలేదని, పేద వర్గాలకు లబ్ది చేకూర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు, రైతు బీమా ,ఆసర పెన్షన్లు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలతోపాటు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నదని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

## జిల్లా ఆరోగ్య వైద్యాధికారి డా. శ్రీరాం



**కాటారం, ఆగష్టు 29, ప్రభాతవార్త**

విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. శ్రీరాం అన్నారు. సోమవారం కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బంది వివరాలను సేకరించారు. జిల్లా ఉన్నతాధికారులకు కాటారం ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది విధులు సరిగ్గా నిర్వహించడం లేదనే సమాచారంతో ఆసుపత్రిని తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా వైద్య సిబ్బందిని విధుల విషయంలో మందలించినట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. డిఎంఅండ్‌హెచ్‌ఓతో పాటు ప్రోగ్రామింగ్ అధికారులు డా. ఉమాదేవి, డా. రామారావు, సిబ్బంది ఉన్నారు.

# ప్రజావాణి ధరకాస్తులను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత



**ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:**

హన్మకొండ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకొని ప్రజలకు వెంటనే సేవలను అందించాలన్నారు. ఈ సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో 102 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, రెవిన్యూ డివిజనల్ అధికారి వాసుచంద్ర, డీఆర్‌డీవో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్‌కుమార్, జిల్లా అధికారులు సంబందిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి గణపతులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలి

## జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య

**ములుగు టౌన్, ఆగష్టు 29, ప్రభాతవార్త**

మట్టి గణపతుల విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని ప్రతిఒక్కరూ కాపాడాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య జిల్లా ప్రజలను కోరారు. జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కుమ్మర వర్గాలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారి జీవనోపాధికై వినాయక చవితి పండగ సందర్బంగా మట్టి విగ్రహాలను తయారు చేయించి కాలుష్య నియంత్రణ బోర్డు ద్వారా కొనుగోలు చేసి జిల్లాలో వెయ్యి మట్టి గణపతి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లో విగ్రహాలను ప్రజలకు, అధికారులకు అందించారు. ఈ



కార్యక్రమంలో అదనపు రెవెన్యూ కలెక్టర్ వై.వి గణేష్, డీఆర్వో రమాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయం

## తెలంగాణలో రికార్డు స్థాయిలో ఆసరా పెన్షన్‌లు

## ములుగు జిల్లాలో కొత్తగా 8,424 ఆసరా పెన్షన్‌లు

## స్త్రీ శిశు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్



**ములుగు, ఆగస్టు 29, ప్రభాతవార్త :**

పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని స్త్రీ శిశు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో వివిధ మండలాల పరిధిలోని గ్రామాలకు చెందిన 8,244 మంది లబ్దిదారులకు ఆసరా పెన్షన్ కార్డులను స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ అందజేశారు. ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్యలు హాజరు కాగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 36 లక్షల మందికి అన్ని రకాల పెన్షన్లు అందించిందని, ప్రస్తుతం ముఖ్యమంత్రి మరో 10 లక్షల ఆసరా పెన్షన్లు మంజూరు చేసి అందిస్తుందని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 33 వేల 179 పెన్షనర్లు ఉండగా, కొత్తగా మరో 8 వేల 424 మందికి పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లాలో వృద్దాప్య పింఛన్లు 5583, వితంతు పింఛన్‌లు 2056, దివ్యాంగుల పింఛన్‌లు 569, చేనేత కార్మికుల పింఛన్‌లు 35, గీత కార్మికుల పింఛన్‌లు 31, బీడి కార్మికుల పింఛన్‌లు 4, ఒంటరి మహిళలకు పింఛన్‌లు 146, ప్రభుత్వం అందిస్తుందని, జిల్లాకు 1 కోటి 75 లక్షల 51 వేల 784 రూపాయలు మంజూరు చేసిందని ఆమె తెలిపారు. 75 ఏళ్ల స్వాతంత్ర్యం పురస్కరించుకొని వజ్రోత్సవాలను 15 రోజుల పాటు జిల్లాలో ఘనంగా జరుపుకున్నామని ఆమె అన్నారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీగా ఉన్న ములుగును జిల్లాగా చేసిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందని మంత్రి పేర్కొన్నారు. ములుగు కలెక్టరేట్ భవన నిర్మాణానికి రూ. 65 కోట్లు మంజూరు చేసి టెండర్లు అగ్రిమెంట్ పూర్తయిందని త్వరలో సిఎం శంకుస్థాపన చేయుటకు జిల్లాకు రానున్నారని తెలిపారు. ఏటూరునాగారంలో డయాలసిస్ సెంటర్‌ను వైద్యశాఖ మంత్రితో ప్రారంభిస్తామని అన్నారు. రామప్ప వరల్డ్ హెరిటేజ్33 కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరు చేసి ఆరో కోట్ల రూపాయలతో ఆలయ అభివృద్ది చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పింఛన్ కోసం వేలి ముద్రతో అవసరం లేకుండా పోస్ట్ ఆఫీస్ స్మార్ట్ కార్డు ద్వారా పింఛన్ పొందవచ్చని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో ధ్వంసమైన రోడ్ల ప్రతిపాదనలు పంపాలని, చెరువులు తెగకుండా కరకట్ట నిర్మాణం కోసం ప్రతిపాదనలు అధికారులు సెప్టెంబర్ వరకు సమర్పించాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో నూతన ఆసరా పెన్షన్లు మంజూరు చేసినందుకు సిఎం కేసిఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, ఐటిడిఏ పీఓ అంకిత్, అదనపు కలెక్టర్ గణేష్, ఆర్డీవో రమాదేవి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగ పద్మజ, జిల్లా రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ పల్ల బుచ్చయ్య, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, జడ్పీటీసీ సకినాల భవాని, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆసరా పింఛన్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపిక

**మొగుళ్లపల్లి, ఆగష్టు 29, ప్రభాతవార్త**

మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా పాఠశాల పిఈటీ రాజయ్య మాట్లాడుతూ..వచ్చే నెల బీహార్‌లోని బుద్దగయాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.



## ఆసరా పించన్ల గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా

*నడికూడ,(ప్రభాతవార్త):*

హన్మకొండ జిల్లా నడికూడ మండలంలో వరికోల్,పులిగిల్ల,రాయపర్తి గ్రామాల్లో ఆసరా పించన్ల గుర్తింపు కార్డులు లబ్దిదారులకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పంపిణీ చేశారు.వరికోల్ గ్రామంలో 169,పులిగిల్లలో 109,రాయపర్తి గ్రామంలో 123 మందికి గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం జరిగింది.గ్రామ సర్పంచ్లు వరికోల్ సర్పంచ్ సాదు నిర్మల,పులిగిల్ల సర్పంచ్ పొలకుర్తి సదానందం,రాయపర్తి సర్పంచ్ రావుల సరితా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసరా పించన్లతో వృద్ధులకు వికలాంగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారని అన్నారు.వృద్ధుల కళ్లల్లో ఆనందం నింపారని అన్నారు.తెలంగాణలో సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయని అన్నారు.అర్హులందరికి ఆసరా పెన్షన్లు అందిస్తామని సాంకేతిక కారణాల వల్ల పెన్షన్లు మంజూరు కాని వారు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే అన్నారు.

ఇందులో భాగంగా రాయపర్తి గ్రామంలో నిర్మించే మహిళ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.అలాగే పులిగిల్ల గ్రామంలో గ్రామ వాస్తవ్యులు చౌటుపర్తి గ్రామ తెరాస గ్రామ పార్టీ అధ్యక్షుడు కంచరకుంట్ల రాజిరెడ్డి తల్లి యశోదమ్మ కొద్ది రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి మచ్చ అనసూర్య,జెడ్పీటిసీ కోడెపాక సుమలత,వైస్ ఎంపిపి చందా కుమారస్వామి,ఎంపిటీసీలు పర్నెం శ్రీలత,మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి,సొసైటీ చైర్మన్ లింగమూర్తి, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, టీఆర్ఎస్ నడికూడ మండల అధ్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి,ప్రధానకార్యదర్శి నందికొండ గణపతిరెడ్డి,టీఆర్ఎస్ నాయకులు జయపాల్ రెడ్డి గ్రామ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నడికూడలో వాటర్ సమస్య పరిష్కరించాలి

### కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షుడు నవీన్

*నడికూడ,(ప్రభాతవార్త):*

నడికూడ మండల కేంద్రంలో ముదిరాజ్ వాడకు గత 20 రోజులు నుండి నీళ్ళు రాకపోవడంతో కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీనిపై కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్ళ నవీన్ మాట్లాడుతూ గ్రామంలోని 4,5 వ వార్డులలో వాటర్ రావడం లేదు.గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీని వలన ప్రజలు మురుగు నీరు తాగాల్సి వస్తుందని గ్రామస్తులు రోగాల భారిన పడుతున్నారని ఆరోపించారు. పాలకులు గ్రామాధికారులు పట్టించుకొని వాటర్ ఇబ్బందులు రాకుండా చూడాలని తెలిపారు.

**గ్రామ సెక్రెటరీ వివరణ**

వాటర్ సమస్యపై గ్రామ సెక్రెటరీ సందీప్ను వివరణ కోరగా పైప్ లైన్ లీకేజీ వలన ఇబ్బందులు వచ్చాయని గత ఇరవై రోజులు నుండి సిబ్బంది పనులు చేస్తున్నా లీకేజీ దొరకకపోవడంతో ఆలస్యం జరుగుతుందని ఒకటి రెండు రోజులలో సమస్య పరిష్కారం అవుతుందని సెక్రెటరీ తెలిపారు.గ్రామంలో చేసే పనులకు గ్రామపంచాయతీ సిబ్బందికి గ్రామస్తులు సహకరించాలని సెక్రెటరీ కోరారు.

## ఏకేవీఆర్ కాలేజీలో సైబర్ నేరాలపై అవగాహన

### -విద్యార్థులు సృజనాత్మకతో ఆలోచిస్తూ ఎదగాలి : సీఐ శ్రీనివాస్

*భీమదేవరపల్లి, ఆగష్టు 29, ప్రభాతవార్త*

విద్యార్థులు విద్యతోపాటు సృజనాత్మకత ఆలోచనతో ఎదగాలని సీఐ శ్రీనివాస్ సూచించారు. సోమవారం ఏకేవీఆర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీఐ ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ రోడ్డు భద్రత నియమాలు తల్లిదండ్రులు పాటించే విధంగా చూడాలని రోడ్డు ప్రమాదాలను నివారించాలని వాహనాల సంభందిత రిజిస్ట్రేషన్ పేపర్స్ సరిగా ఉండేలా చూడాలని తెలిపారు. విద్యార్థులు ముఖ్యంగా ప్రభుత్వ నిషేధిత పదార్థాలైన మాదకద్రవ్యాలకు బానిసకావదనదని, ఈవ్ టీజింగ్ లాంటి వాటికి ప్రోత్స హించొద్దని విద్యార్థులను హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో వందకు డయల్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వర్రావు, కానిస్టేబుల్స్ తిరుపతి వెంకన్న కళాశాల ప్రిన్సిపల్ ప్రతాప్ రెడ్డి, ఇంచార్జ్ శ్రీకాంత్ అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మాణ రంగాల కూలీలకు అండగా ప్రభుత్వం నిలబడాలి

### -జిల్లా అధ్యక్షుడు ఎండీ సాధిక్

*మామునూర్, ఆగష్టు 29, ప్రభాతవార్త*

భవన నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కూలీలకు ప్రభుత్వం అండగా నిలబడాలని జిల్లా అధ్యక్షుడు ఎండీ సాధిక్ ప్రభుత్వాని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకు దెరువు లేక వుమ్మడి వరంగల్కు వలసి వచ్చి కాయ కష్టం చేసుకొని అడ్డాల మీద కూర్చుని పని దొరికిన దొరకపో యిన దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటూ కుటుంబాన్ని నడిపించుకుంటూ జీవనం సాగిస్తున్న కార్మికుల ఎంతో మంది ఉన్నారు. ఈ పరిస్థితి ప్రతి అడ్డా పై ఉంది ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రానికి 3 కిలో మీటర్ల దూరం నుంచి వచ్చి అడ్డాల మీద కూర్చుని పనిచేసే కార్మికులకు అడ్డాల మీద కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. వర్షంలో తడిసి ఎండలో ఎండి పోయినా సరే కార్మికులను పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. అలాగే ప్రతి అడ్డామీద సుమారు 500మంది కార్మికు లుంటారని అన్నపూర్ణ రూ. 5ల భోజనం క్యాంటీన్లు పెట్టాలని గతంలో కూడా అధికారులకు వినతి పత్రాలివ్వడం జరిగింది. మా బాధలని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాకు



న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. కొంత మంది నాయకులు వచ్చి అడ్డాల మీద కూర్చుని కబుర్లు చెప్పి కార్మికుల పొట్టమీద కొట్టే ప్రయత్నంలో డబ్బులు వసూలు చేసే నాయకులకి బుద్ధిచెప్పాలని ఎవరికి ఒక్క పైసా కూడా ఇవ్వకండని సాధిక్ తెలియజేశారు.

## బాసర ట్రిపుల్ఐటి విద్యార్థి రమేష్ రాథోడ్ మృతికి రాష్ట్ర ప్రభుత్వమే భాధ్యత వహించాలి

### -ఎస్ఎంసీ చైర్మన్ నిమ్మల మనోహర్

*ఎల్కతుర్తి, ఆగష్టు 29, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మండల ఎస్ఎంసీ చైర్మన్ నిమ్మల మనోహర్ మాట్లాడుతూ ఇటీవల మృతిచెందిన రమేష్ రాథోడ్ మృతికి కారణం రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. బాసరలోని ట్రిబుల్ ఐటీలోని విధ్యార్థిని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వహిస్తుందని మెరుగైన ఆహారం విషయంలో నిర్లక్ష్యంగా ఉండి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మంత్రి పదవి నుంచి డిస్మిస్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తి బాధ్యనయత వహించి మృతి చెందిన కుటుంబానికి రూ. 10లక్షలు ఆర్థికసహాయం అందించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నిమ్మల మనోహర్ ఉపాధ్యక్షులు శనిగరం పప్పు ప్రధాన కార్యదర్శి పప్పుల గంగాధర్ కోశాధికారి సదిరం సుమలత తదితరులున్నారు.



## బీఎన్ఆర్కేఎస్ మహాసభను జయంప్రదం చేయండి

### -రాష్ట్ర నాయకులు వేములకొండ సంపత్

*మామునూర్, ఆగష్టు 29, ప్రభాతవార్త*

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘ మహాసభను కామల్ల అయిలయ్య



అధ్యక్షతన నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని వివిధ మండల కార్మిక నాయకులు మహాసభకు అధిక సంఖ్యలో కదలిరావాలని బీఎన్ఆర్కేఎస్ రాష్ట్ర నాయకులు వేములకొండ సంపత్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా నారాయణగిరిలోని కార్మిక నాయకులను కలిసి మహాసభ యొక్క ఉద్దేశం, నియమ నియమాలు, సంఘం ముందుకు వెళ్లడానికి తీసుకోవాల్సిన నిర్ణయాలు కమిటీ బలోపేతం తదితర విషయాలపై కార్మికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సంపత్, గ్రామ అధ్యక్షుడు రవి, రమేష్, మధు, శ్రీను, కార్మికులు పాల్గొన్నారు.

## సీపీఐలో చేరిన కాంగ్రెస్ నాయకులు

*భీమదేవరపల్లి, ఆగష్టు 29, ప్రభాతవార్త*

మండలం కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సీపీఐలో చేరారు.



సోమవారం సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి ఆదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారుమాట్లాడుతూ సీపీఐ పేదల అభ్యున్నతికి పేదల అభివృద్ధికి ఉద్యమాలు చేసి పార్టీ అని కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులైన మార్పు కృష్ణారెడ్డి అతను అనుచరులు సీపీఐ కండువా కప్పుకొని పార్టీలో చేరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ కార్యదర్శి కర్ర బిక్షపతి కార్యవర్గ సభ్యులు ఆదరి శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొంగుల రామచంద్ర రెడ్డి మార్పు సంజీవరెడ్డి కొట్టే జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 4వ వార్షికోత్సవంలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్, ట్రాఫిక్ సీఐ

*పోచమ్మమైదానం, ఆగష్టు 29, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగరం 25వ డివిజన్లోని మండి బజార్ నిజాంపురలో ఓ ప్రైవేటు మొబైల్ వ్యాపార సముదాయం యొక్క 4వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక కార్పోరేటర్ బస్వరాజు శ్రీమాన్ కుమార్, వరంగల్ ట్రాఫిక్ సీఐ జి.బాబులాల్ పాల్గొని కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొబైల్ వ్యాపార అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తుమ్మ శ్రీధర్ రెడ్డి, జన్ను శ్యామ్, రాము, జన్ను రవి, తదితరులు పాల్గొన్నారు .

